కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల
ఆదివారం 17, సెప్టెంబర్ 2023 16 పేజీలు

## మట్టి గణపతులతో పర్యావరణ పరిరక్షణ



2లో...



2 లో..

- అమలుకు ప్రణాళిక రూపొందిస్తున్న అధికారులు
- ప్రభుత్వ నిర్ణయం హర్షణీయ మంటున్న విద్యార్థులు
- పెరగనున్న విద్యార్థుల సంఖ్య, హాజరుశాతం

# విద్యార్థులకు అల్పాహారం

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తెలంగాణ ప్రభుత్వం దశలవారీ కార్యక్రమాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. హాజరుశాతం, విద్యార్థుల సంఖ్య పెంపు లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ తరహాలో తయారు చేయాలనే ధృడ సంకల్పంతో ఇప్పటికే ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి విద్యారంగ అభివృద్ధి పై దృష్టి సారించింది. మన ఊరి మన బడి పథకంతో పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించారు. పక్కా భవనాలతో పాటు అదనపు తరగతి గదుల నిర్మాణం చేశారు. దీంతో విద్యార్థులకు కావాల్సిన సౌకర్యాలు కలిగి ఈ విద్యాసంవత్సరం విద్యార్థుల సంఖ్య కూడా పెరిగింది.

### అర్హత కలిగిన ప్రతి ఒక్కరిని

# ఓటర్ నమోదుగా చేయాలి



- ఆరోగ్యవంతమైన ఓటర్ జాబితాను తయారు చేయాలి
- ఓటు హక్కుపై ఎక్కువగా ప్రచారం చేయాలి
- ఎల్క్ట్రకోరల్ పరిశీలకులు, మున్సిపల్ పరిపాలన, అర్బన్ డెవలప్మెంట్ కార్యదర్శి సి.సుదర్శన్ రెడ్డి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జిల్లాలో ఓటరు నమోదు కార్యక్రమం ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు నిర్వహిస్తూ అర్హత కలిసిన ప్రతి ఒక్కరి పేరును నమోదు చేయడంతో పాటు ఆరోగ్యవంతమైన ఓటరు జాబితాను సిద్ధం చేస్తున్నారని ఎలక్ట్రోరల్ నుదా పరిశీలకులు, మున్సిపల్ పరిపాలన, అర్బన్ డెవలప్మెంట్ కార్యదర్శి సి.సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం రోజున ఐడిఓసిలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లతో కలిసి ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.

2 లో..

## సింగరేణి డైరెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్



2వ పేజీలో...

**గోదావరిఖని, ప్రభాతవార్త:** అక్టోబర్ 1వ తేదీ నుంచి స్వచ్ఛతా పక్వాడా కార్యక్రమం వేడుకలు నిర్వహించాలని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డైరెక్టర్స్ ఆపరేషన్స్ ఎన్వికె శ్రీనివాస్, డైరెక్టర్ పిపి జి.వెంకటేశ్వర్ రెడ్డి, అన్ని ఏరియాల జిఎంలు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆర్జీ 1 నుంచి జిఎం చింతల శ్రీనివాస్, అధికారులు రాంమ్మూర్తి, నరేన్‌చక్రవర్తి, ఆంజనేయ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### సెప్టెంబర్ 17న సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో

## తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలు

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** సెప్టెంబర్ 17న తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలను స్థానిక సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ ఆవరణలో ఉదయం 9గంటలకు నిర్వహించనున్నట్లు, అందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.



2వ పేజీలో...

# విద్యార్థులకు అల్పాహారం

మొదటి పేజి తురువాయి..

అదే విధంగా రీడింగ్, రైటింగ్, నైపుణ్యాల పెంపునకు విద్యాశాఖ ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారు. దీంతో చదవడం, రాయడంలో సామర్థ్యాలు పెరిగాయి. కరోనా సమయంలో రాయడం, చదవడంలో వెనుకబడిన విద్యార్థులు ఇప్పుడిప్పుడే సామర్థ్యాలు మెరుగుపర్చుకుంటున్నారు. మరో అడుగు ముందుకు వేసి ప్రభుత్వం గత విద్యాసంవత్సరం తొలిమెట్టు కార్యక్రమం ప్రవేశపెట్టి అమలుచేసింది. ఈ విద్యాసంవత్సరం కూడా తొలిమెట్టు అమలు చేస్తూ తరగతి గదుల్లో విద్యార్థులకు సులభ పద్దతుల్లో పాఠాలు అర్థమయ్యే విధంగా టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ఉపయోగించి బోధిస్తున్నారు. తొలిమెట్టు కూడా సత్ఫలితాలు సాధిస్తున్నాయి. ఈ క్రమంలోనే ప్రభుత్వం అమలు చేస్తుంది. విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంతో పాటు వారంలో మూడు రోజులు రాగిజావ కూడా అందిస్తున్నారు. ప్రతి సంవత్సరం పదవతరగతి విద్యార్థులకు డిసెంబర్, జనవరి మాసాల్లో ప్రత్యేక తరగతులు ప్రారంభిస్తారు. పాఠశాల సమయానికి ముందు గంటసేపు ముగిసిన అనతరం మరో గంటసేపు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ గత విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వమే అల్పాహారం అందిస్తుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం పేద విద్యార్థుల సంక్షేమం, పాఠశాలల బలోపేతంలో భాగంగా ఒకటి నుంచి పదవ తరగతి విద్యార్థులకు నిత్యం ఉదయం అల్పాహారం అందించేందుకు నిర్ణయించింది. ముఖ్యమంత్రి బ్రేక్‌పాస్ట్ పథకంలో భాగంగా దసరా కానుకగా అక్టోబర్ 24 నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటి నుంచి 10 వతరగతి విద్యార్థులకు అల్పాహారం అందించనున్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాలు జారీ చేయడంతో విద్యాశాఖ ఉన్నతాధికారులు అమలుకు గాను ప్రణాళికను రూపొందించేందకు చర్యలు తీసుకుంటున్నారు. ఎంతో మంది విద్యార్థులు నిత్యం ఉదయం పాఠశాలలకు అల్పాహారం తినకుండానే హాజరవుతున్నారు. ఖాళీ కడుపులతో వస్తుండడంతో గుర్తించిన ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం దృష్ట్యా సానుకూల నిర్ణయం తీసుకుంది. మధ్యాహ్న భోజనం రాగిజావ అందిస్తున్న ప్రభుత్వం అల్పాహారం అమలుకు నిర్ణయం తీసుకోవడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇక నుంచి విద్యార్థులు ఒక రాత్రి భోజనం మాత్రమే ఇంటి వద్ద చేయాల్సి ఉంటుంది. ప్రభుత్వ పాఠశాలల్లో ఎంతో మంది పేద విద్యార్థులు చదువుకుంటున్న నేపథ్యంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులకు ప్రయోజనం కల్గనుంది. తమిళనాడు ప్రభుత్వం కూడా ప్రభుత్వ పాఠశాలల బలోపేతంలో భాగంగా అల్పాహారం అందిస్తుంది. ఈ క్రమంలోనే తెలంగాణ ప్రభుత్వం కూడా అమలుకు శ్రీకారం చుట్టింది. ఈ విద్యాసంవత్సరం ప్రారంభంలోనే సిఎం బ్రేక్‌పాస్ట్ పథకం ప్రవేశపెడితే బాగుండేదని తల్లిదండ్రులు ఎస్ఎంసి సభ్యులు అభిప్రాయపడుతున్నారు. విద్యార్థుల సంఖ్యతో పాటు హాజరుశాతం కూడా పెరిగేదని పేర్కొంటున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకే వెళ్తున్నారు. పరిస్థితుల దృష్ట్యా ఉదయాన్నే అల్పాహారం తీసకకోకుండా పాఠశాలలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు స్వాగతిస్తున్నారు. భవిష్యత్‌లో కూడా మరిన్ని పథకాలను ప్రవేశపెట్టి ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యంగా విద్యారంగ అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం చర్యలు తీసకుంటుంది.

## సెప్టెంబర్ 17న సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలు



మొదటి పేజి తురువాయి..

సెప్టెంబర్ 17న జాతీయ సమైక్యతా దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిథిగా రాష్ట్ర శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ తానిపర్తి భాను ప్రసాద్ రావు ఉదయం 9గంటలకు జిల్లా కలెక్టరేట్ సముదాయ ఆవరణలో నిర్వహించే వేడుకలలో పాల్గొని జాతీయ పతాకావిష్కరణ చేయనున్నారని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకల ఏర్పాట్లను శనివారం జిల్లా కలెక్టర్ పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు.

# అర్హత కలిగిన ప్రతి ఒక్కరిని ఓటర్ నమోదుగా చేయాలి






మొదటి పేజి తురువాయి..

ఈ సందర్భంగా పరిశీలకులు మాట్లాడుతూ ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని, ఎలక్ట్రోరల్‌లో ఎలాంటి తప్పులు లేకుండా ఎన్నికల కమీషన్ నియమ నిబంధనల మేరకు ఆరోగ్యవంతమైన జాబితాను సిద్దం చేయాలని అన్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష జిల్లాలో ఓటరు నమోదు, మార్పులు-చేర్పులు, జెండర్ రేషియా, ఈపి రేషియో, తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఈవియం వినియోగం ప్రదర్శనశాలను ఆయన పరిశీలించారు. జిల్లాలో రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలు, గ్రామాలలో ఈవియంల వినియోగంపై మొబైల్ వ్యాన్ల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని కలెక్టర్ పరిశీలకులకు వివరించారు. అనంతరం జగిత్యాల రాజస్వ మండల అధికారి కార్యాలయం సందర్శించి ఫారం-6, 7, 8ల నిర్వహణను పరిశీలకులు పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్లు బిఎస్ లత, దివాకర్, ఆర్డీవోలు/ఈఆర్ఓలు రాజేశ్వర్, నరసింహమూర్తి, డిఆర్‌డివో నరేష్, జిల్లా సంక్షేమ అధికారి నరేష్, తహశీల్దార్లు/ ఎఈఆర్ఓలు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతులతో పర్యావరణ పరిరక్షణ

మొదటి పేజి తురువాయి..

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి**



**కరీంనగర్, ప్రభాతవార్త:** గణేష్ నవరాత్రులలో మట్టితో చేసే గణపతి విగ్రహాలను మాత్రమే వాడాలని, తద్వారా పర్యావరణాన్ని పరిరక్షించగలమని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి తెలిపారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో పర్యావరణ విభాగం రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గణేష్ నవరాత్రులలో పర్యావరణ హితానికి తోడ్పడే మట్టితో చేసి సహజసిద్ధ రంగులను అద్దిన గణపతులనే వాడాలని, తద్వారా పర్యావరణాన్ని కాపాడుకోగలుతామని అన్నారు. పరిసరాలు, పర్యావరణ పరిశుభ్రతపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, ఆ దిశగా ప్రతిఒక్కరు పయనించేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చివరగా పలువురికి మట్టి గణపతులను పంపిణీ చేసి, అనంతరం గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఇన్విరాన్మెంట్ ఇంజనీర్ బిక్షపతి, సహాయ ఇంజీనర్ సిహెచ్.వీరేష్, సహాయ సైంటిస్టు కనకజ్యోతి, కలక్టరేట్ ఏఓ సుధాకర్‌లు పాల్గొన్నారు.

# రాజకీయంగా ఎదగడం కోసం జీవన్‌రెడ్డిపై విమర్శలా...?

**- జీవన్‌రెడ్డిని విమర్శించే ముందు ఆత్మ విమర్శ చేసుకోవాలని హితవు**

**- భోగ శ్రావణి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని విమర్శించడం హాస్యాస్పదం**

**- శ్రావణి మాటల్లో ఆమెకే స్పష్టత లేదు**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రాజకీయంగా ఎదగడం కోసం జీవన్‌రెడ్డిపై విమర్శలు చేయడం సరికాదని భోగ శ్రావణిపై జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మిదేవేంధర్‌రెడ్డి మండిపడ్డారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మిదేవేంధర్‌రెడ్డి శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా విజయలక్ష్మి మాట్లాడుతూ ఎమ్మెల్యే ఎన్నికల్లో భారీ మెజార్టీతో సంజయ్ గెలిచారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో లోపాయికారి ఒప్పందం అన్నారు. ఎంపి ఎన్నికల్లో కవిత ఓటమిపై బిఆర్ఎస్ తప్పిదాలను ఎత్తి చూపారు. ఇందులో ఎవరు లబ్దిపొందారో తెలుసుకొని మాట్లాడాలన్నారు. బిసిలపై కపట ప్రేమ ప్రదర్శిస్తున్న శ్రావణికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో రవాణా అధికారికి బిఫామ్ ఇవ్వకుండా మోసం చేస్తే ఆనాడు బిసి గొంతుక మూగ పోయిందా బిసి సమాజానికి చెప్పాలన్నారు. రోళ్లవాగు కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకు ఏటియం అన్నావ్, ఎటియం ఎవరికీ, పేటియం ఎవరిదీ అనేది బీర్‌పూర్, ధర్మపురి ప్రజలను అడిగి తెలుసుకోవాలన్నారు. నిరుపేదల ప్రశ్నించే గొంతుగా పట్టభద్రులు ప్రజలు జీవన్‌రెడ్డికి పట్టం కట్టారు. నటించడం కాదు జీవించడంలో నీకు నువ్వే సాటి అని ప్రజానీకానికి అర్థం అయిందని ఎద్దేవా చేశారు. జీవన్‌రెడ్డి నిజాయితీని కెటిఆర్ మెచ్చుకోవడమే కాదు ఎంపి అరవింద్ కూడా మెచ్చుకున్నారని, అది జీవన్‌రెడ్డి పనితీరు, నిజాయితీ నిరాడబరతకు నిదర్శనం అన్నారు. కల్లెపల్లి దుర్గయ్య, గాజుల రాజేంధర్, కోర్టు శ్రీను, చిట్ల లత, చాంద్‌పాషా, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి డైరెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్

మొదటి పేజి తురువాయి..

ఈ సందర్భంగా ఆర్జీ 1 ఏరియాలో అన్ని గనులు, డిపార్ట్‌మెంట్స్, పాఠశాలలు, సింగరేణి రెసిడెన్షియల్ కాలనీలలో ఆసుపత్రులలో పరిశుభ్రత, పర్యావరణం, కాలుష్య నివారణ కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేపట్టడం ఈ స్వచ్ఛత గురించి అవగాహన కల్పించాలని తెలియజేశారు.



## హత్యకు గురైన సతీష్ కుటుంబాన్ని ఆదుకోండి

**- జిల్లా కలెక్టర్‌ను కోరిన అంబ్కేదర్ సంఘ నేతలు**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఇటీవల మెట్‌పల్లి పట్టణంలో హత్యకు గురైన దళిత యువకుడు కన్నం సతీష్ కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురవుతోందని తక్షణమే ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని అంబ్కేదర్ సంఘాల నాయకులు కలెక్టర్‌కు ఇచ్చిన వినతిలో కోరారు. కన్నం సతీష్ మరణంతో ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోందన్నారు. నష్టపరిహారం అందించి పవిత్రకు ఒక ఉద్యోగం కల్పించాలని కోరారు.

# వర్షాలకు కుంగిన వెల్ది రోడ్డాం

- ప్రమాదంగా మారిన ప్రధాన రహదారి
- పట్టించుకోని అధికారులు
- ఇబ్బందుల్లో వాహనదారులు

మానకొండూర్, ప్రభాతవార్త : మండల పరిధిలోని వెల్ది గ్రామ సరిహద్దులో గల రోడ్డాం ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పూర్తిగా కుంగి, పగుళ్లు చూపిన సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని వాహన దారులు ఆరోపిస్తున్నారు. మానకొండూర్ నుండి వెల్ది గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి అయిన గ్రామ సమీపంలోని రోడ్డాం పూర్తిగా గుంతలు పడి ధ్వంసం అయ్యింది. ఈ ప్రధాన రహదారిపై వేగురుపల్లి, లక్ష్మీపూర్, వెల్ది గ్రామాల ప్రజలు నిత్యం కరీంనగర్, మానకొండూర్‌కు ఉపాధి కోసం వెళ్తుంటారు. రహదారి పూర్తిగా ధ్వంసం కావడంతో పలువాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. ఇటీవల గ్రామ సర్పంచ్ రుద్రవరం లక్ష్మీసాయికుమార్ మరమ్మత్తులు చేపించి నప్పటికీ మరోవైపు రోడ్డాం పూర్తిగా కుంగిపోయింది. దీంతో రోడ్డాంపై వెళ్లాలంటే వాహనదారులు భయందోళనకు గురవుతున్నారు. ఇటీవల కొద్దిరోజుల నుండి ఆర్టీసీ బస్, భారీ వాహనాలను వెళ్లకుండా నిలిపివేశారు.



విద్యార్థులు, పాఠశాలలకు వెళ్లాలంటే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి ప్రధాన రహదారిపై నూతన మినీ బ్రిడ్జ్ ఏర్పాటు చేయాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## స్వచ్ఛతా స్పెషల్ క్యాంపెయిన్ 3.0పై వీడియో కాన్ఫరెన్స్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సెప్టెంబర్ 17 నుంచి 31 అక్టోబర్ వరకు స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ 3.0ను సింగరేణి వ్యాప్తంగా నిర్వహించతలపెట్టిన కార్యక్రమానికి సంబంధించిన విధి విధానాలను, చేయాల్సిన పనులను సంస్థ డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వికె శ్రీనివాస్, డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ జి.వెంకటేశ్వర్ రెడ్డి, ఏరియా జిఎం, నోడల్ అధికారులతో దూర దృశ్య సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో శుభ్ర పరచవలసిన కార్యాలయాలు, వాటి సుందరీకరణ, చెత్తను గుర్తించి పడవేయడం, సరైన పద్ధతులలో రికార్డులను భద్రతపరచడం తదితర అంశాలపై ఏరియా అధికారులతో చర్చించి, తగు సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా జిఎం ఎల్వి.సూర్యనారాయణ, ఎస్ఓ టూజిఎం అబ్దుల్ సలీం, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం సివిల్ ధనుంజయ, ఇఇ సివిల్ ప్రతాపగిరి రాజు తదితరులున్నారు.

## సాదాసీదాగా ముగిసిన సర్వ సభ్య సమావేశం

పెగడపల్లి, ప్రభాతవార్త :




మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గోలి శోభ సురేందర్ రెడ్డి అధ్యక్షతన శనివారం సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశంలో ఎంపీపీ గోలి శోభ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేసి మండలాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లాలన్నారు. సమావేశంలో సభ్యులు పలు అంశాలను లేవనెత్తారు. ఎల్లాపూర్ ఎంపిటీసీ రవీందర్ ఇంటర్ విద్యార్థులకు స్కాలర్‌షిప్ రెండు సంవత్సరాల నుండి జమ కావటంలేదని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలన్నారు. బతికపల్లి సర్పంచ్ తాటిపర్తి శోభరాణి కొత్త రేషన్ కార్డులు, రేషన్ కార్డులో పేరు చేర్చటం గత నాలుగు సంవత్సరాల నుండి ప్రభుత్వం అవకాశం ఇవ్వటం లేదని వాపోయారు. పలు సభ్యులు మాట్లాడుతూ మిషన్ భగీరథ ట్యాంకులకు త్రాగు నీరు సరిగా రావటం లేదన్నారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ కాసుగంటి రాజేందర్ రావు, మార్కెట్ కమిటి చైర్‌పర్సన్ లోక నిర్మల మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్, అధికారులు తహసీల్దార్ ఎంఏ ఫరూక్, ఎంపిడివో పుల్లయ్య, ఎంపివో మహేందర్, ఎంపిటీసీ సభ్యులు చింతకింది అనసూయ, బొమ్మెన జమున స్వామి, కదారి సుప్రియ తిరుపతి, సింగసాని విజయలక్ష్మి స్వామి, పూసాల శోభ తిరుపతి, మందపెల్లి అంజయ్య, కొత్తపెల్లి రవీందర్, సర్పంచ్‌లు మేరుగు శ్రీనివాస్, ఇనుగంట్ల కరుణాకర్ రెడ్డి, ఉప్పులంచ లక్ష్మణ్, గాజుల రాకేష్, ఇస్లావత్ రవి నాయక్, ఉమ్మెంతుల వనజ భాస్కర్ రెడ్డి, వైద్యాధికారి నరేష్, పశు వైద్యాధికారి శ్రీకాంత్, ఎవో వినీల, ఎఈలు హరిబాబు, వంషీర్ అలీ, శ్రీనివాస్, కీర్తిమ, ఎపివో వేణు, ఎపీయం సమత తదితరులు ఉన్నారు.

## సంక్షేమ వసతి గృహాలను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా సంక్షేమ శాఖ సహాయ అధికారిని విజయలక్ష్మి

చందుర్తి, ప్రభాతవార్త.



విద్యార్థులు సంక్షేమ వసతి గృహాలను సద్వినియోగం చేసుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి, సంక్షేమ సహాయ అధికారి విజయలక్ష్మి అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో ఎస్సీ సంక్షేమ వసతి గృహాన్ని జిల్లా షెడ్యూలు, కులాల సంక్షేమ శాఖ సహాయ అధికారి విజయలక్ష్మి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్‌లోని విద్యార్థుల హాజరు రిజిస్టర్, స్టాక్ రిజిస్టర్, హాస్టల్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనంను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. సంక్షేమ వసతి గృహాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ రవీంద్ర స్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



విశ్వకర్మ యోజన పథకం అమలు చేయడాన్ని హర్షిస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి బీజేపీ నాయకులు శనివారం క్షీరాభిషేకం చేశారు. ఓబిసి మండల అధ్యక్షుడు ఆకుల మురళీమోహన్ గౌడ్ ఆధ్వర్యంలో గంభీరావుపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుల కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి పథకం ద్వారా విశ్వకర్మలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఈ సందర్భంగా ప్రధానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మేకార్తి శ్రీనివాస్, మాజీ సెస్ డైరెక్టర్ కొక్కు దేవేందర్‌యాదవ్, మద్దుల రాజిరెడ్డి, వార్డు సభ్యులు రాజిరెడ్డి, టేకుమల్ల రాజు, బోదాసు స్వామి, సర్వోత్తం, రాజుగౌడ్, దుర్గేష్, దేవరాజుగౌడ్, బట్టు ప్రవీణ్, ఎల్లయ్య, నర్సింలుతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ఇంటికి చేసిన అప్పులు తీర్చలేక ఒక వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శనివారం గంభీరావుపేట మండలంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని గజసింగవరం గ్రామానికి చెందిన సుతారి అంజనేయులు (41) వ్యక్తి ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇంటి నిర్మాణానికి చేసిన అప్పులు తీర్చలేక మనోవేదనకు గురవుతూ నెల రోజుల క్రితం ఆత్మహత్యకు యత్నించగా, ఆస్పత్రికి వెళ్లి బాగుచేయించి నచ్చచెప్పడం జరిగిందని భార్య జ్యోతి పోలీస్‌స్టేషన్‌కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆశావర్కర్‌గా పనిచేస్తున్న జ్యోతి ఉదయం బాబును పాఠశాలలో దింపి, ఉద్యోగానికి వెళ్లగా తిరిగి ఇంటికి వచ్చే చూసేసరికి భర్త ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఫిర్యాదులో వెల్లడించారు. కూతురు వివాహానికి, ఇంటి నిర్మాణానికి చేసిన అప్పులు తీర్చలేక మనోవేదనకు గురై ఆత్మహత్యకు పాల్పడినట్లు ఫిర్యాదు చేశారు. శవాన్ని పోస్టుమార్టంకై ఏరియా ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై మహేష్ తెలిపారు.

## అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల డిమాండ్లు నెరవేర్చాలి

-కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కాటిపెల్లి శ్రీనివాస్‌రెడ్డి

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :




న్యాయమైన తమ డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని కోరుతూ అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు ఈనెల 11 నుండి చేపట్టిన నిరహార దీక్షలకు ప్రభుత్వం ఎలాంటి స్పందన ఇవ్వకపోవడం బాధాకరమని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కాటిపెల్లి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. శనివారం పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం ముందు అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన సమ్మె శిబిరంను కాటిపెల్లి శ్రీనివాస్‌రెడ్డి సందర్శించి మద్దతు తెలిపారు. ఈమేరకు ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్ల కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, విఆర్వోలను ఏరకంగానైతే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించిందో అలాగే వీళ్ళను కూడా పర్మనెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. గత 40సం.ల నుండి ప్రభుత్వం వీళ్ళతో వెట్టి చాకిరి చేయించుకుంటూ పబ్బం గడుపుకుంటుందని, వీరితో బిఎల్ఓ డ్యూటీలు ప్రభుత్వం చేయిస్తూ వాడుకుంటుందని అవి ప్రభుత్వానికి మంచిది కాదని ఆడబిడ్డల ఉసురు బిఆర్ఎస్ ప్రభుత్వానికి తగిలి బిఆర్ఎస్ పతనం ప్రారంభమవుతుందని తెలిపారు. అంగన్‌వాడీల సమస్యలను పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఎమ్మెల్సీ కవిత సమ్మె శిబిరం ముందు నుండి వెళ్ళిన అంగన్‌వాడీ టీచర్లను పట్టించుకోలేదని అంగన్‌వాడీలు కరోనా సమయంలో ఏమి చేశారో రాష్ట్ర ప్రభుత్వంకు తెలియదా అని ప్రశ్నించారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారాని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహార వారోత్సవాలు

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

కాల్వశ్రీరాంపూర్ మండలంలోని ఎద్దులాపూర్ అంగన్వాడీ కేంద్రంలో శనివారం పోషకాహార వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు బాలింతలకు పోషకాహారంపై అవగాహన కల్పించి పౌష్టికాహారం పంపిణీ చేశారు. చిన్నారులకు అక్షరాభ్యాసం అన్నప్రసన చేయించారు. సర్పంచ్ దొంతర వేన రజిత మాట్లాడుతూ ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సావిత్రి,అంగన్వాడీ టీచర్ శారద,ఆయా త్రివేణి,పాఠశాల హెచ్ఎం జితేందర్‌రెడ్డి,ఉపాధ్యాయ సిబ్బంది గర్భిణీలు తల్లులు బాలింతలు పాల్గొన్నారు.

## తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి



కోరుట్ల, ప్రభాతవార్త
తెలంగాణ విమోచన దినోత్సవాన్ని సెప్టెంబర్ 17న అధికారికంగా నిర్వహించాలని, పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని పోరాటయోధులు మరణించిన ప్రదేశాలను స్మృతి కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్‌కుమార్ అన్నారు. బీజేపీ రాష్ట్ర, జిల్లా అధ్యక్షుల పిలుపు మేరకు స్థానిక సాయిబాబా ఆలయం నుండి మెట్‌పల్లి అయ్యప్పస్వామి ఆలయం వరకు ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి రాగానే తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాసరి రాజశేఖర్, సుఖేందర్‌గౌడ్, ఆకుల లింగారెడ్డి, పోతుగంటి శ్రీనివాస్, ముులుమూరి రాజమురళి, కలాల సాయిచందు, యాదగిరి బాబు, పంచిరి విజయ్, బొడ్ల రమేష్, సత్యనారాయణగౌడ్, రాజ్‌పాల్‌లతో పాటూ వెయ్యి మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఘనంగా ఇంజనీర్స్ డే

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల, లయన్స్ క్లబ్ కోటి నవదుర్గాల ఆధ్వర్యంలో ఇంజ నీర్స్‌డే, మోక్ష గుండం విశ్వేశ్వరయ్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ టీపీఓ ప్రవీణ్‌కుమార్, మెట్‌పల్లి టీపీఓ రాజేంద్రప్రసాద్, కోరుట్ల ఇంజనీర్స్ అండ్ ఆర్కిటెక్చర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శి కోశాధికారులు బచ్చువాల సంజీవ్, గట్ల నరేష్, ఆడెపు ప్రదీప్‌లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్‌ల అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారులు వనపర్తి చంద్రమోహన్‌రమ్య, కుందారపు మహేందర్‌ప్రేమలత, కొండబత్తిని అనంతకృష్ణప్రసాద్‌రాధిక, జోన్ ఛైర్మెన్ అల్లాడి శోభ, నాయకులు చంద్రప్రకాశ్, ప్రవీణ్‌కుమార్, మధు, కిశోర్, ప్రవీణ్, సురేష్, నరేంద్ర, రవీందర్, గంగాధర్, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

### అనారోగ్యంతో ఏఎస్సై మృతి

కోరుట్ల, ప్రభాతవార్త
పట్టణానికి చెందిన భూతం ఆంజనేయులు కొడిమ్యాల పోలీసు స్టేషన్ ఏఎస్సై అనారోగ్యంతో మృతి చెందారు. ఆంజనేయులు రెండు రోజుల క్రితం విధి నిర్వాహణలో అస్వస్థతకు గురికాగా, ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆంజనేయులు పార్థివ దేహానికి అడిషనల్ ఎస్పీ రవీందర్‌రెడ్డి, మెట్‌పల్లి డీఎస్పీ రవీంద్రారెడ్డి, కోరుట్ల సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్సై కిరణ్‌కుమార్‌లు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆంజనేయులు పార్థివదేహానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్‌కుమార్ నివాళులర్పించారు.



## ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రజా సేవా



కోరుట్ల, ప్రభాతవార్త
వేములవాడ నియోజకవర్గంలో ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నో ప్రజా సేవా కార్యక్రమాలు నిర్వహించామని ప్రముఖ వైద్యులు చెన్నమనేని వికాస్, దీపలు అన్నారు. మండలంలోని పెగ్గెర్ల గ్రామంలో వైకుంఠ రథాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేములవాడ నియోజకవర్గంలో స్వచ్ఛందసేవ కార్యక్రమాలు నిర్వహించామన్నారు. పలు గ్రామాల్లో 35ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్స్, 12అంబులెన్స్‌లు, 812కుట్టు మిషన్లు, రెండు ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పలు గ్రామాల్లో ఉచిత వైద్య సేవలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నామన్నారు. అనంతరం మండలంలోని సిరికొండ, తాండ్రియాల గ్రామాల్లో పలువురు మరణించగా, వారి కుటుంబాలను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జవిడి ప్రతాప్‌రెడ్డి, బీజేపీ మండలాధ్యక్షుడు కంటె సత్యనారాయణ, నాయకులు రావమదుగు వెంకటేశ్వర్‌రావు, మల్యాల మారుతి, సత్యం, శ్రీనివాస , ప్రతాప్, ప్రవీణ్, ప్రణీత్, అజయ్య తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ బావిలో దూకి ఆర్మీ జవాన్ ఆత్మహత్య


కోరుట్ల రూరల్, ప్రభాతవార్త



మండలంలోని పైడిమడుగు గ్రామానికి చెందిన నేమిల్ల సురేందర్ (44)అనే మాజీ ఆర్మీ జవాన్ బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికుల వివరాల ప్రకారం సురేందర్ గత మూడు సంవత్సరాల క్రిత ఆర్మీ నుండి రిటైర్మెంట్ అయి, స్థానికంగా వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అప్పటి నుండి సురేందర్ మానసికంగా ఇబ్బంది పడేవాడు, అలాగే తన కొడుకుకు సైతం కొంత కంటి సమస్యతో బాధపడుతున్నాడు. దీంతో జీవితంపై విరక్తి చెందిన స్థానిక వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు వివరించారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై వివరించారు. మృతునికి భార్యతో పాటూ కొడుకు, బిడ్డ ఉంది.

## నిరుపేదలకు వరం కళ్యాణలక్ష్మీ

మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి



మానకొండూర్, ప్రభాతవార్త :
నిరుపేదలకు కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ వరం లాంటిదని రాష్ట్ర సాంస్కృతిక సారథి ఛైర్మన్ మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ అన్నారు. శనివారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణలక్ష్మీ, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ కార్యమానికి ముఖ్యఅతిథిగా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ పాల్గొని చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాటా డుతూ దేశంలో ఎక్కడలేని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ మరెన్నో పథకాలను అమలు చేసి రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు అండగా నిలవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముద్దసాని సులోచనశ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, సర్పంచ్‌లు రొడ్డ పృథ్వీరాజ్, నల్ల వంశీధర్‌రెడ్డి, మానకొండూర్ సొసైటీ అధ్యక్షుడు నల్ల గోవిందరెడ్డిచ రామంచ గోపాల్‌రెడ్డి, పిట్టల మధు, నల్గొండ తిరుపతిగౌడ్, బొల్లం శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




## బాధిత కుటుంబ సభ్యులకు పరామర్శ



కోరుట్ల రూరల్, ప్రభాతవార్త
మండలంలోని అయిలాపూర్ గ్రామానికి చెందిన కిరణ్ అనే వ్యక్తి ఇటీవల ద్విచక్రవాహనం పైనుండి పడి తీవ్ర గాయాలపాలయ్యాడు. కాగా ఆయన కుటుంబాన్ని కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పరామర్శించి, బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట గ్రామ శాఖ అధ్యక్షుడు అంజిరెడ్డి, నక్క సుధీర్, నాయకులు లక్ష్మారెడ్డి, మంతెన గంగనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ



కథలాపూర్, ప్రభాతవార్త
మండలంలోని ఇప్పపల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ ఎంఈఓ సింగిరెడ్డి లింగారెడ్డి ఇటీవల మరణించారు. వారి కుటుంబ సభ్యులను బీఆర్ఎస్‌నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట నాయకులు కొలి నరేందర్, గంగారెడ్డి, నవీన్, రంజిత్, గంగాధర్, జలేందర్, ప్రవీణ్, కృపాల్, గంగాప్రసాద్, మల్లేష్‌లున్నారు.

## ఆరోగ్యవంతమైన జీవితం గడపాలి : నర్సింహారావు

కథలాపూర్, ప్రభాతవార్త
ప్రతి వ్యక్తి ఆరోగ్యవంతమైన జీవితం గడపాలని, అందుకోసం తగు జాగ్రత్తలు తీసుకోవాలని చల్మెడ వైద్య విజ్ఞాన సంస్థ ఛైర్మెన్ చల్మెడ లక్ష్మీనర్సింహారావు అన్నారు. మండలంలోని గంబీర్‌పూర్ గ్రామంలో వికాస తరంగిణి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ఆహారపు అలవాట్లు మార్చుకోవాలని, ఎలాంటి అనారోగ్యానికి గురైన త్వరగా వైద్యులను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గడీల గంగాప్రసాద్, ఎంపీపీ రేవతిగణేష్, వైస్ ఎంపీపీ కిరణ్‌రావు, సింగిల్‌విండో ఛైర్మెన్ దాసరి గంగాధర్, నాయకులు భూంరెడ్డి, రవి, శేఖర్, జలేందర్ తదితరులు పాల్గొన్నారు.



# సర్వసభ్య సమావేశానికి సమయపాలన పాటించని సభ్యులు

**-2 గంటలు ఆలస్యంగా సమావేశం ప్రారంభం**

**ధర్మపురి,ప్రభాతవార్త :**



ధర్మపురి మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని శనివారం నిర్వహించగా,సభ్యులు సమయపాలన పాటించకపోవడంతో సుమారు రెండు గంటల పాటు ఆలస్యంగా సమావేశాన్ని ప్రారంభించారు.మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఎంపిపి చిట్టిబాబు అధ్యక్షతన వహించగా,జెడ్పిటిసి సభ్యురాలు బత్తిని అరుణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఉదయం 10.30 గంటలకు సమావేశాన్ని ప్రారంభించాల్సి ఉండగా,సభ్యులు ఆలస్యంగా రావడంతో సుమారు 12.30కు సమావేశాన్ని ప్రారంభిం చారు.అలాగే కొందరు అధికారుల సైతం ఆలస్యంగా వచ్చారు.సమావేశంలో అధికారులు ఎజెండాలో పేర్కొన్న అంశాలను చదివి వినిపించగా కొందరు సభ్యులు గ్రామాల్లోని సమస్యల్ని సభా దృష్టికి తీసుకువచ్చారు.జన సింగిల్ విండో చైర్మన్ సొల్ల నరేష్ రైతుల సమస్యల్ని సభ దృష్టికి తీసుకువచ్చారు. రైతులకు యూరియా పంపిణీ సరైన సమయంలో అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రామయ్యపల్లె సర్పంచ్ దుబ్బయ్య సర్పంచుల సమస్యల్ని సభ దృష్టికి తీసుకువచ్చారు.ప్రభుత్వం నుండి గ్రామ పంచాయతీకి రావాల్సిన స్టేట్ ఫైనాన్స్ గ్రాంట్స్ నిధులు 21 నెలల నుండి రావడంలేదని దాంతో గ్రామ పంచాయతీల పాలన ఇబ్బంది అవుతుందని సభ దృష్టికి తీసుకువచ్చారు.వైద్య శాఖ గురించి చర్య జరుగుతుండగా,కొందరు సభ్యులు మాట్లాడుతూ ప్రస్తుతం చాలా మంది జ్వరాలతో ఇబ్బందులు పడుతున్నారని,ప్రభుత్వ ఆసుపత్రి తరపున గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలని సూచించారు.సదరం క్యాంపు జిల్లా కేంద్రంలో నిర్వహిస్తుండగా,గ్రామాల్లో ఉన్నవారికి సదరం క్యాంపు గురించి తెలియడం లేదని,సంబంధిత అధికారులు సదరం క్యాంపుపై అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని కొందరు సభ్యులు కోరారు.సమావేశంలో ఎంపిపి చిట్టిబాబు మాట్లాడుతూ సభ్యులు సభ దృష్టికి తీసుకువచ్చిన సమస్యల్ని పరిష్కరించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.కార్యక్రమంలో ఎంపిడివో ప్రవీణ్‌కుమార్,డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌వో శ్రీనివాస్,వివిధ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఎంటర్‌ప్రైజెస్ యూనిట్లు త్వరితగతిన గ్రౌండింగ్ చేయాలి

**-డిఆర్డీవో పి.నరేష్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

మహిళ సంఘాలకు సంబంధించి ఆయా ఋణాలతో ఆదాయాభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ఎంటర్‌ప్రైజెస్ యూనిట్లు టార్గెట్ ప్రకారం 100 శాతం చేయాలని అందుకోసం ఎపియంలు సంబంధిత సిబ్బందితో కో ఆర్డినేటర్ చేస్తూ గ్రౌండింగ్ చేయాలని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి పి.నరేష్ అన్నారు.శనివారం జిల్లా డిఆర్‌డిఏ కార్యాలయంలో ఎపియంలతో సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళ సంఘాలకు ఇస్తున్న బ్యాంక్ లింకేజి రుణాలు,స్త్రీనిధి రుణాలతో ఇట్టి యూనిట్లు ఏర్పాటు చేయాలని,వాటిని లాగిన్‌లో ఎంట్రీ చేయించి గ్రౌండింగ్ తప్పనిసరిగా చేయాలని, సెర్ప్ నుండి ఇట్టి అంశాలను ప్రత్యేకంగా సమీక్ష చేస్తున్నారని అన్నారు.అలాగే ఫుడ్ ప్రాసెస్ యూనిట్లకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న వాటిని గ్రౌండింగ్ వెంటనే పూర్తిచేయాలని,అలాగే ఉన్నతి కార్యక్రమంకు సంబంధించి అర్హులైన ఉపాధి హామీ కూలీలను గుర్తించి శిక్షణ తరగతులకు ప్రతి మండలానికి 15 మందిని పంపాలని అన్నారు.అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ ఎస్.సుధీర్ మాట్లాడుతూ నిర్దేశించిన టార్గెట్ ప్రకారం బ్యాంకు లింకేజి రుణాలు పూర్తి



చేయాలని అలాగే సెర్ప్‌కు సంబంధించిన అన్ని టార్గెట్ ప్రకారం బ్యాంకు లింకేజి రుణాలు పూర్తి చేయాలని అలాగే సెర్ప్‌కు సంబంధించిన అన్ని ఆన్‌లైన్ అంశాలను పూర్తి చేయాలని అన్నారు.డిపిఎంలు వెంకటేష్,మాణిక్ రెడ్డి, విజయభారతి లతో పాటు అన్ని మండలాల ఎంపియంలు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న అపూర్వ సమ్మేళనం

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**



పట్టణంలోని కృష్ణ నగర్‌లో చైతన్య ఉన్నత పాఠశాలకు చెందిన 2011-12 విద్యా సంవత్సరానికి చెందిన విద్యార్థుల ఆత్మీయ పూర్వ సమ్మేళనం కార్యక్రమం శనివారం స్థానిక హోటల్ వశిష్టలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు సుదురా ప్రాంతాల నుంచి హాజరై,ఉత్సాహంగా పాల్గొన్నారు.అనంతరం ఏర్పాటు చేసిన వేదికపై పాఠశాల ఉపాధ్యాయులు హాజరై విద్యార్థులత మార్గదర్శనం చేశారు.అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులతో ఉన్న పరస్పర అనుబంధం,మెమొరీస్ గుర్తు చేసుకున్నారు.అనంతరం ఉపాధ్యాయులను శాలువాతో సత్కరించి,బ్యాచ్‌కు సంబంధించిన గ్రూప్ ఫోటోను అందించారు.ఈ కార్యక్రమంలో చైతన్య హైస్కూల్ కరస్పాండెంట్ కొమురవెల్లి కిషన్,ఉపాధ్యాయులు పెద్ది రజినికాంత్,జూపాక గంగన్న, శ్రీనివాస్,రాజ్‌కుమార్,ప్రదీప్‌కుమార్‌తో పాటు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# క్లీన్ రైడర్స్ అవగాహన ర్యాలీ

**కోరుట్ల, ప్రభాతవార్త**

ఇండియన్ స్వచ్ఛత లీగ్ 2.0లో భాగంగా పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో అవగాహన ర్యాలీ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛ కోరుట్ల కోసం సెప్టెంబర్ 17న ఒక్కటవుదామన్నారు. ఇండియన్ స్వచ్ఛతా లీగ్‌లో కోరుట్ల క్లీన్ రైడర్స్ గెలుపొందడంలో భాగస్వాములు అవుఆమన్నారు. సానిటరీ ఇన్స్‌పెక్టర్ గజానంద్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ మహేష్, సీఓ సోమిరెడ్డి శివ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన వర్కర్ల డిమాండ్లు నెరవేర్చాలి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**



జగిత్యాల జిల్లా కలెక్టరేట్ ఎదుట దీక్ష చేస్తున్న మధ్యాహ్న భోజన వర్కర్ల దీక్ష శిబిరాన్ని జగిత్యాల జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మిదేవేంధర్‌రెడ్డి సందర్శించి,సంఘీభావం తెలిపారు.అనంతరం విజయలక్ష్మిదేవేంధర్‌రెడ్డి మాట్లాడుతూ బకాయిలు చెల్లించలేని వారు పాఠశాలల విద్యార్థులకు టిఫిన్ ఎలా పెడతారని నిలదీశారు.ప్రభుత్వం ప్రకటనలు చేయడానికే పరిమితం అవుతోందని,ఆచరణ శూన్యమని విమర్శించారు.మధ్యాహ్న భోజన వర్కర్ల డిమాండ్లు నెరవేర్చాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ముందుగా మధ్యాహ్న భోజన వర్కర్ల పెండింగ్ బకాయిలు చెల్లించడంతో పాటు పెంచిన ధరలు తక్షణమే అందజేయాలని అన్నారు.కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గాజుల రాజేంధర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అవగాహన సదస్సు...

**తిమ్మాపూర్,ప్రభాత వార్త:**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల పరిధిలోని నుస్తూలాపూర్ రైతు వేదికలో తిమ్మాపూర్ మల్లాపూర్,పర్లపల్లి,రేణికుంటా రైతు వేదికలలో పంట రుణమాఫీపై అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో సంబదిత గ్రామాల్లో బ్యాంక్ అధికారులు పాల్గొని రైతు లకు వివరించడం జరిగింది. అక్కౌంట్ క్లోజ్ యినా రైతులకు కూడా వారి సేవింగ్ అకౌంట్ లేదా రైతు బంధు అకౌంట్‌లలో అమౌంట్ పడతాయని తెలిపారు.అలాగే పొంది రైతు మరణించి ఉంటే వాల్ల ఫ్యామిలీ సర్టిఫికెట్ బ్యాంక్‌లో ఇవ్వాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయఅధికారి సురేందర్,ఉద్యానవన శాఖ అధికారి స్వాతీ,సర్పంచ్‌లు రావుల రమేష్,మాదాడి భారతీ దేవి, దన్నమనేని శోభా నర్సింగరావు, ఆత్మ చైర్మన్ పాశం అశోక్ రెడ్డి,రైతు బందు సమితి అద్యక్షులు మోరపల్లి రాజి రెడ్డి,వ్యవసాయ విస్తరణ అధికారుల స్వామి,షభాన, ప్రవీణ్, రాఘవ, భావన,బ్యాంక్ అధికారులు జి.గౌతమి, వెంకట్రాజం, అంజనేయులు, రోహాన్,కార్తీక్,వంశీకృష్ణ,రైతు బందు సమితి సభ్యులు ,రైతులు పాల్గొన్నారు.



# జగిత్యాల వార్త



# అట్టహాసంగా శ్రీ వాణి జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**




జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ వాణి సహకార జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు శనివారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులు ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రముఖ వైద్యులు యూరాలజిస్ట్ ఎం.దత్తు ప్రసాద్ పాల్గొని విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ గురించి భావి జీవితంలో వృత్తి విద్యలో ఎదురయ్యే సమస్యలను అధిగమించడానికి తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం ఎం.దామోదర్‌రావు,జె.రంగారెడ్డి,క్యాతం,వేణుగోపాల్, రాజేశం,మహేష్, శ్రీనివాస్‌రెడ్డి,రమేష్,సుధీర్, సురేంధర్,రాజేంధర్‌శర్మ,కె.సంగీత, సుమలత, గౌతమి,విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యతోనే మహిళల సాధికారత సాధ్యం

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**



జగిత్యాల జిల్లా మహిళా సాధికారత బృందం శనివారం జగిత్యాల ఇస్లాంపుర ప్రాంతంలో ఉన్న మహిళలకు బేటి బచావో బేటి పడావో పథకంలో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిస్టిక్ మిషన్ కో ఆర్డినేటర్ మాట్లాడుతూ ప్రతి బాలికలను చదివించాలని విద్యతోనే మహిళ సాధికారత సాధ్యమని పేర్కొన్నారు.నేటి మహిళ అబల కాదు సభల అని నిరూపించాలని, పురుషులకు దీటుగా మహిళలని రంగాల్లో రాణించాలని సూచిం చారు.మహిళల పట్ల జరుగుతున్న హింసలకు,వాటి నిరోధానికి మహిళలు శారీరకంగా,మానసికంగా ధృడంగా తయారవ్వడానికి కృషి చేయాలన్నారు. ముస్లిం మైనార్టీలోని మహిళలకు ఉన్నత విద్య వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించడం జరిగింది.సఖీ 181,1098 చైల్డ్ హెల్ప్‌లైన్,తదితర టోల్ ఫ్రీ నెంబర్స్ గురించి అవగాహన కల్పించారు.మహిళ శిశు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఇంట్లో తల్లిదండ్రులను బాగా చూసుకోకపోయినా 14567 నెంబర్‌కు ఫోన్ చేయాలని,వికలాంగులకు,ఫించన్ సదరం సర్టిఫికేట్ కోసం ట్రైసైకిల్ కోసం ధరఖాస్తు చేయాలన్న,టోల్‌ప్రీ నెంబర్లకి ఫోన్ చేయాలని సూచించారు.అనంతరం బేటి బచావో బేటి పడావో పథకం గురించి,సుకన్య సమృద్ధి యోజన బాల్యవివాహాల వల్ల వచ్చే అనర్థాల గురించి,వారికి అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణంలోని ఆర్‌పిలు,మైనార్టీ మహిళలు,మహిళా సాధికారత కేంద్రం డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ అశ్విని,హేమశ్రీ,గౌతమి,చైల్డ్ హెల్ప్ లైన్ టీం మెంబర్స్ అన్నపూర్ణ రజిత,మైనార్టీ మహిళలు పాల్గొన్నారు.

# దొరల గడిలలో ఎట్టిలా మారిన ఉద్యోగుల, పెన్షనర్ల పరిస్థితి

**-రాష్ట్ర బిసి లీడర్, మెట్‌పల్లి మాజీ ఎమ్మెల్యే జ్యోతక్క**

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



దొరల గడిలలో ఎట్టిలా మారిన ఉద్యోగుల, పెన్షనర్ల పరిస్థితి ఎఐసిసి మెంబర్, రాష్ట్ర బిసి లీడర్, మెట్‌పల్లి మాజీ ఎమ్మెల్యే జ్యోతక్క ధ్వజమెత్తారు. శనివారం ఆమె హైదరాబాద్ నుండి మెట్‌పల్లి స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సంవత్సరానికి రెండు మార్లు జనవరి నుండి జూన్ వరకు, జూలై నుండి డిసెంబర్ వరకు చెల్లించవలసిన ఉద్యోగుల, పెన్షనర్ల డిఎను సకాలంలో చెల్లించకుండా ప్రభుత్వం వారికి ఆర్థికంగానష్టం చేస్తుందని ఇది సిఎం కెసిఆర్ దివాలా కోరుతానని బహిర్గతం చేసిందని ధ్వజమెత్తారు. ప్రజల సొమ్ముతో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలపేరిట ఎన్నికల ప్రచారం చేసుకున్న సిఎం కెసిఆర్ ఉద్యోగుల, పెన్షనర్లను కూడా వదలకుండా వారి సొమ్ము కూడా తినడం గత ప్రభుత్వాలలో ఎక్కడ కూడా జరగలేదని మండి పడ్డారు. అలాగే ప్రభుత్వం పే రివిజన్ కమీషన్ వేసి ఐదు సం.లకు ఒకసారి జరపాల్సిన వేతన సవరణ ఇప్పటికి చేయకపోవడం విడ్డూరంగా ఉందని ఇప్పటికి గడువు పూర్తయి మూడు నెలలు అవుతున్న పిఆర్సీ కమీషన్ వేయకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. పిఆర్సి కమీషన్ వేయడం ఆలస్యమైతే నిబంధనల ప్రకారం ఉద్యోగుల, పెన్షనర్లకు తాత్కాలిక సర్దుబాటు కింద ఐఆర్ చెల్లించాల్సి ఉంటుందని అది కూడా చెల్లించకుండా ఉద్యోగుల, పెన్షనర్ల యోగ క్షేమాలను ప్రభుత్వం గాలికి వదిలేసిందని అటువరిధాన్యం కేంద్రాలలో తప్ప తాలు కింద తూకంలో మోసం చేస్తూ రైతులను నిలువు దోపిడి చేసినట్లు ఇటు ఉద్యోగుల, పెన్షనర్లను కూడా వదలకుండా డిఎ, పిఆర్సి, ఐఆర్‌లు చెల్లించకుండా వారిని నిలువు దోపిడి సిగ్గుచేటు మరొకటి ఉండదని మండిపడ్డారు. ఇప్పటికైనా సిఎం కెసిఆర్‌కు ఉద్యోగుల, పెన్షనర్లపై ఏ పాటి చిత్తశుద్ధి ఉన్న వారికి తక్షణమే చెల్లించాల్సిన డిఎ, పిఆర్సి, ఐఆర్‌లను చెల్లించి వారిని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పర్యావరణ పరిరక్షణకై మట్టి గణపతులను పూజించండి

**-మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ**

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

వినాయక నవరాత్రులను పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణకై మట్టి గణపతులను పూజించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ కోరారు. శనివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పారిశుద్ధ్య కార్మికులకు, మున్సిపల్ కౌన్సిలర్లకు, పట్టణ ప్రజలకు వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు తెలియజేసి మట్టి గణపతులను పంపిణీ చేశారు. ఈమేరకు చైర్‌పర్సన్ మాట్లాడుతూ పర్యావరణానికి మేలు జరిగే విధంగా ప్రతి ఒక్కరు వినాయక చవితి పండుగ సందర్భంగా మట్టి గణపతులను ఇంటిలో పెట్టుకుని వినాయక పూజలు చేసుకుని పర్యావరణంను పరిరక్షించాలని కోరారు. అలాగే మండపాలు పెట్టుకునే గ్రామీణ, పట్టణ వినాయక మండప నిర్వాహకులు వారు కూడా మట్టి గణపతులను ప్రతిష్టించి పూజలు నిర్వహించి పర్యావరణంను కాపాడాలన్నారు. అలాగే ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో ఉండా లని విఘ్నాలు తొలగించే వినాయక



స్వామిని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ జగదీశ్వర్, కౌన్సిలర్లు బుచ్చిరెడ్డి, పురుషోత్తం, లంక గంగాధర్, మేనేజర్ వెంకటలక్ష్మి, ఉమాదేవి, అక్షయ్‌కుమార్, రత్నాకర్, సిబ్బంది, తదితరులుపాల్గొన్నారు.

# మహిళల అక్రమ రవాణాలను అరికట్టాలి

**-మెట్‌పల్లి మెజిస్ట్రేట్ అరుణ్‌కుమార్**

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

మహిళల అక్రమ రవాణాలను అరికట్టాలని మెట్‌పల్లి మెజిస్ట్రేట్ అరుణ్‌కుమార్ తెలిపారు. శనివారం పట్టణంలోని రవీంద్ర బాలికల కళాశాలలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో పాల్గొన్న మెట్‌పల్లి మెజిస్ట్రేట్ అరుణ్‌కుమార్ మాట్లాడుతూ మహిళలను అనేక రకాలుగా మభ్యపెట్టి ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి తీసుకెళ్ళి మానభంగాలకు గురి చేయడమే కాకుండా వారి అవయవాలను అమ్ముకోవడం జరుగుతుందని దీని పట్ల మహిళలు, యువతులు జాగ్రత్తగా వ్యహరించాలన్నారు. ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుడదని కొన్ని సందర్భాల్లో అమ్మాయిలను ఇతరులకు అమ్ముకోవడం జరుగుతుందని హెచ్చరించారు. మహిళలకు, విద్యార్థినిలకు ఏలాంటి ఇబ్బంది కల్గిన పోలీస్ అధికారులకు, మాకు సమాచారం తెలిపిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థినిలు బాగా చదువుకుని సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, న్యాయవాదులు మగ్గిడి




వెంకటనర్సయ్య, రఘు, లెక్చరర్లు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్సాహభరితంగా సాగిన ఫ్రెషర్స్ డే వేడుకలు

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో శనివారం ఫ్రెషర్స్‌డే వేడుకలు ఉత్సాహభరితంగా సాగాయి. ఈ సందర్భంగా ఆదర్శ పాఠశాల ఇంటర్ విద్యార్థులు ఇంటర్ మొదటి సం. విద్యార్థులకు ఆటపాటలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కల్వకుంట ్ల సంజయ్, ఎంపిపి జాజాల భీమేశ్వరి, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షురాలు నేమూరి లత సత్యనారాయణ, పలువురు ప్రజా ప్రతినిదులు హాజరయ్యారు. ఈ మేరకు వారు విద్యార్థులను ద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు తమ ఉజ్వల భవిష్యత్ పొందే దిశగా కృషి చేయాలని లక్ష్యాలను నిర్ధేశించుకుంటూ వాటికి అనుకూలంగా కష్టంతో కాకుండా ఇష్టపడి చదివి అనుకున్న లక్ష్యాలను సాధించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకరావాలని విద్యార్థులకు సూచించారు. అంతకుముందు విద్యార్థుల నృత్యాలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి నోముల లక్ష్మారెడ్డి, ఎంపిటిసి తిమ్మని రాములు, మండ లకో అప్షన్ చిన్నారెడ్డి, ఉపసర్పంచ్ రామిరెడ్డి, ప్రిన్సిపాల్ దాసరి నవీన్, నాయకులు జగన్‌రావు, కంఠం రమేష్, సత్యనారాయణ, దొంతుల తుకారాం, దశరథ్‌రెడ్డి, జెడి సుమన్, శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త

# మట్టిగణపతి విగ్రహాలనే ప్రతిష్టించాలి

చొప్పదండి ప్రభాతవార్త:



మట్టితో తయారు చేసిన గణపతి విగ్రహాలనే ప్రతిష్టించి పూజించాలని వీణాధరి పాఠశాల కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ కోరారు. మండల కేంద్రంలోని వీణాధరి పాఠశాలకు చెందిన విద్యార్థులు అవగాహన ర్యాలీని నిర్వహించారు ఈ సందర్భంగా కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో మట్టి గణపతులను ప్రతిష్టించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులు మల్లేశం, ఆంజనేయులు, చంద్రశేఖర్, మహేందర్, మధుసుదన్, శైలజ, సత్యనారాయణ రెడ్డి, సీమతబస్సు, సరిత, కవిత, దీపిక, సాహితి, అనూష, సుప్రియ, సువర్ణ, సౌమ్య, తేజ, లక్ష్మిమాల, విద్యార్థులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి ఆర్యవైశ్య సంఘ నూతన అధ్యక్షుడికి ఘన సన్మానం

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :



మెట్‌పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికైన మైలారపు రాంబాబును ఆయన నివాసంలో జగిత్యాల మున్సిపల్ చైర్మెన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్ జగదీష్‌రాజు, వెంకటాపూర్ దేవస్థానం చైర్మెన్ కటకం రాజేష్‌కుమార్‌లు కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం శుభాకాంక్షలు తెలియజేశారు.

# స్విప్ ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఓటు నమోదు, ఓటు హక్కు వినియోగం, ఓటు ప్రాముఖ్యత, ఎన్నికలపై శనివారం క్విజ్ పోటీలు నిర్వహించారు. ఇట్టి పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్తులకు కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్‌రావు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో స్విప్ ఇంచార్జి నర్సయ్య, ఉపాన్యాసకులు వెంకటేష్, వడ్లకొండసుదర్శన్, శ్రీనివాస్, జగపతి, రాజేశ్వర్, స్వర్ణలత, జమున, ఆమీనా, ఫాతిమా, రాజన్న, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకై మట్టి గణపతులను పూజిద్దాం

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

పర్యావరణ పరిరక్షణకై మట్టితో చేసిన గణపతులను పూజిద్దామని వర్షకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రదానోపాధ్యాయుడు గడ్డం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మట్టితో చేసిన వినాయ ప్రతిమలను శనివారం విద్యార్థులు అందజేశారు. ఈ మేరకు హెచ్‌ఎం మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు వినాయక ప్రతిమలను ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయనలతో తయారు చేసినవి కాకుండా మట్టితో తయారు చేసిన ప్రతిమలనే పూజించి చెరువులు, బావలు, నదుల్లో నిమజ్జం చేయడం ద్వారా నీటి కాలుష్యం నియంత్రణకు ప్రతి ఒక్కరు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణ ప్రసాద్, మురళి, మమత, బాగ్యలక్ష్మి, ఇబ్రహీం, తదితరులు పాల్గొన్నారు.

# ఇప్పలపల్లిలో నా దేశం నా భూమి కార్యక్రమం...

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం ఇప్పలపల్లి గ్రామంలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో శనివారం నాదేశం నా భూమి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యువ కేంద్రం సభ్యులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎనగంటి విజయ శ్రీనివాస్, ఎన్‌వైకె జిల్లా కో ఆర్డినేటర్ రాంబాబు, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# టెట్ అభ్యర్థుల జీవితాలతో అడుకోవడం సరికాదు

**- కృతజ్ఞత సభ మానవ హక్కుల ఉల్లంఘనే - కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కేకే మహేందర్**




**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** రాజన్న సిరిసిల్ల జిల్లాలో మహిళ డిగ్రీ కాలేజి ఎక్కడ ఏర్పటు చేశారని,సిరిసిల్లకు డిగ్రీ కాలేజి ఎక్కడ ఉందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కేకే మహేందర్ ప్రశ్నించారు.శనివారం ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కేకే మహేందర్ మాట్లాడుతూ టెట్ పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసిన సిరిసిల్లలో సెంటర్లుకు దగ్గరలోనే కృతజ్ఞత సభ ఏర్పాటు చేయడం మానవ హక్కుల ఉల్లఘనే అని అన్నారు. టెట్ పరీక్షలను వైట్‌నర్ వాడిన వారి ఒయంఆర్ షీట్ కౌంటింగ్‌పై మంత్రి కేటీఆర్ స్పష్టత ఇవ్వలని అన్నారు. గల్లి లీడర్ కావాలా,డిల్లీ గులాం కావలా అని అడిగిన మంత్రి కేటీఆర్ డిల్లి డెసిషన్ తో తెలంగాణ ఏర్పాడ్డదనే విషయం తెలుసుకోవాలని అన్నారు. డిల్లికి ఎవరో గులం గురి చేస్తున్నారో ప్రజలందరికి తెలుసుందని అన్నారు. ఎన్నికల కోడ్ వస్తుందని అసంపూర్తితో ఉన్న హడవిడిగా మెడికల్ కాలేజి ప్రారంభించుకోవడం జరిగిందని అన్నారు. జిల్లా కేంద్రంలో టెట్ పెపర్‌లో ఒక పేపరుకు బదులు ఇంకోక పేపరుపై ఎవరు బాద్యులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, అకునూరి బాల్ రాజ్,సూర దేవరాజ్, ప్రవిణ్, టోని, నాలుకు సత్యానారయణ, మునిగే రాజు, భాస్కర్, అన్నల్ దాస్ బాను, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గ్రామాలు పచ్చదనం పరిశుభ్రతకు చిరునామా లాగా నిలుస్తున్నాయి

**- జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ ఆరుణ**



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** తెలంగాణ గ్రామలు దేశంలోని మిగతా రాష్ట్రాలకు పచ్చదనం,పరిశుభ్రతకు చిరునామాలాగా నిలుస్తున్నాయని జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ అన్నారు.శనివారం సమీకృత కార్యాలయంలో జిల్లా స్ధాయిలో మూడు కేటగిరిలో ఎంపికైన 15 ఉత్తమ గ్రామపంచాయితిల సర్పంచ్‌లు సెక్రటరీలను జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ స్ధానిక ప్రజాప్రతినిధులు అధికారులు ప్రత్యేక చోరవతోనే జిల్లాలో గ్రామాలు అభివృద్ధి బాట పట్టి రాష్ట్ర జాతీయ స్ధాయిలో అనేక అవార్డులు చేజిక్కించుకుంటున్నాయన్నారు.పల్లెలు దేశానికి పట్టుగోమ్మలు అని తెలంగాణ పల్లెలు నిరూపించాయాన్నరు. ఏ గ్రామ పంచాయితీలో కూడా సెక్రటరీ లేకుండా ఉండాలని సిఎం కేసిఆర్ నిర్ణయం తీసుకొని ప్రతి గ్రామ పంచాయితికి సెక్రటరీ నియమించారని అన్నారు. ఏ పల్లె చూసిన పచ్చదనం పరిశుభ్రతతో అలరాలుతున్నాయని అన్నారు. తెలంగాణ పల్లెలు దేశానికి అదర్శంగా నిలుస్తోందని అన్నారు. జాతీయ పంచాయితీ అవార్డులలో తెలంగాణకు 13 అవార్డులు రావడం పల్లెలో జరుగుతున్న అభివృద్ది నిదర్శనం అన్నారు. తెలంగాణలో ఒకప్పుడు అదర్శ గ్రామం అంటే గంగదేవి పల్లె గుర్తు వచ్చేదని అన్నారు. ఈ కార్యక్రమంలో డిపివో రవీందర్, డిఆర్‌డివో నక్క శ్రీనివాస్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# టెట్ పరీక్షలో నిర్లక్ష్యం వహించిన అధికారులను సస్పెండ్ చేయాలి

**- టెట్ అధికారుల రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బోమ్మ దగ్ధం**



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** టెట్ పరీక్షలో నిర్లక్ష్యం వహించిన అధికారులను సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ డిమాండ్ చేశారు. శనివారం అంబేద్కర్ చౌరస్తాలో టెట్ అధికారుల ప్రభుత్వ దిష్టి బోమ్మ దగ్ధం చేశారు.ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ చాలా సెంటర్లలో ప్రశ్న ప్రత్నం అభ్యర్థులకు అలస్యంగా వచ్చిందని దాదాపు అరగంటకు అధికారులు సరైన ప్రశ్న ప్రతం ఇవ్వడం జరిగిందని అన్నారు. సెంటర్ పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉన్న కృతజ్ఞత సభను నిర్వహించడంతో అభ్యర్థులకు మానసికంగా ఇబ్బంది పెట్టడం జరిగిందని అన్నారు.దాదాపు 20 వేల పైచిలుకు ఉపాధ్యాయ పోస్టులు ఖాలిలు ఉంటే కేవలం దాదాపు 5వేల ఉపాధ్యాయ పోస్టుల భర్తికి నోటిఫికేషన్ విడుదల చేయడం ఎంత వరకు సమంజసం అని అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ జిల్లా అధ్యక్షుడు గాంతుల మహేష్, రాకేష్, అధిత్య, సాయి చరణ్, శ్రీకాంత్, రమేష్ చంద్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతాపార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు నియోజకవర్గ బిజెపి శ్రేణులు శనివారం పట్టణంలో భారీ తిరంగ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈమేరకు రాష్ట్ర నాయకుడు సురభి నవీన్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంఏర్పడ్డాక సెపెట్ంబర్ 17న అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఆధికారికంగా నిర్వహిస్తామని చెప్పి తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10సం.లు గడుస్తున్న ఇప్పటి వరకు తెలంగాణ విమోచన దినోత్సవంను అధికారికంగా నిర్వహించడం లేదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవంను ఆధికారికంగా నిర్వహిస్తుంటే కళ్ళు తెరవని సిఎం కెసిఆర్‌ను ప్రజలు నమ్మే స్థితిలో లేరని హితవు పలికారు. సిఎం కెసిఆర్ స్పందించి తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఆధికారికంగా నిర్వహించేలా ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలు తగిన బుద్ధి చెబుతారాని హెచ్చరించారు. కాగా తిరంగ బైక్ ర్యాలీ కోరుట్ల సాయిబాబా ఆలయం నుండి మెట్‌పల్లి ఆయ్యప్ప ఆలయం వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి, బిజెవైఎం సీనియర్ నాయకులు సుఖేంధర్‌గౌడ్, పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్, యాదగిరి బాబు, ఆకుల లింగారెడ్డి, రాజ్‌పాల్‌రెడ్డి, రాజశేఖర్, ముద్దం సత్యనారాయణ, విజయ్, గంగాధర్, విజయ్, నరేష్, గౌతమ్, రమేష్‌యాదవ్, ఆర్మూర్ రంజిత్, శ్రీకాంత్, అనిల్‌గౌడ్, లావణ్య, వరలక్ష్మి, సునీత, జనార్ధన్‌రెడ్డి, పాల్గొన్నారు.



# పరిశుభ్రతను పాటించి వ్యాధులు దరిచేరకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట మున్సిపాలిటీలోని అన్ని వార్డులలోని ప్రజలు పరిసరాల పరిశుభ్రత పాటించి వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు అన్నారు. జమ్మికుంట పట్టణంలో ఇండియన్ స్వచ్ఛత లీగ్ 2.0 సందర్భంగా "స్వచ్ఛతా హీ సేవా" కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిధిగా మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్‌రావు హజరయ్యారు. ఈ సందర్భంగా పాత మున్సిపల్ ఆఫీస్ నుండి బస్టాండ్ వరకు ర్యాలీగా బయలుదేరి గాంధీ చౌరస్తా వద్ద రోడ్లని శుభ్రం చేశారు. మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాలలో, మురికి కాల్వాలో, ఖాళీ స్ధలంలో చెత్త వేయకుండా రోజు మన వార్డుకు వచ్చే చెత్త బండికి ఇవ్వాలని తెలిపారు. పరిసరాల పరిశుభ్రతను పాటించినప్పుడే వ్యాధుల బారిన పడకుండా ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ బి. శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, మెప్మా సిఎల్‌ఆర్పిలు, ఆర్పిలతో పాటు పలువురు పాల్గొన్నారు.



## రాజన్న సిరిసిల్ల వార్త

# మల్కపేట రిజర్వాయర్ కర్రోల నర్సయ్య పేరు పెట్టాలి



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** తెలంగాణ సాయుద పోరాట యోధుడు కర్రోల నర్సయ్య మల్కపేట రిజర్వయర్ కు పేరు పెట్టాలని మాలమహానాడు జాతీయ కార్యదర్శి రాగుల రాములు డిమాండ్ చేశారు. శనివారం ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన నాయకులు మాట్లాడుతూ కోనరావుపేట మండలంలో మల్కపేట రిజర్వాయర్‌కు మాజి ఎమ్మెల్యే నర్సయ్య పేరు పెట్టాలని అన్నారు. శాసన సభ సభ్యుడిగా సిరిసిల్ల నియోజకవర్గంలో బడుగు బలహిన వర్గాల వారికి అభ్యునతికి కృషి చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి ,ఎనగందుల వెంకన్న , గుంటి వేణు, మల్లేశం, నాలుక సత్యం తదితరులు పాల్గొన్నారు.

# మోది చిత్రపటానికి పాలాభిషేకం



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** విశ్వకర్మల యోజన యోజనను అమలు చేసినందుకు ఓబిసి మోర్చా పట్టణ అధ్యక్షుడు శ్రీ గాదమైసయ్య అధ్వర్యంలో మోది చిత్ర పటానికి అంబేద్కర్ చౌరస్తాలో పాల భిషేకం చేశారు ఈ సందర్భంగా మైసయ్య మాట్లాడుతూ విశ్వకర్మ యోజనలో చేరిన వారికి ఉచిత శిక్షణ జరిగిన రోజుకు 500 రూపాయల చొప్పున మొదటి విడుతగా లక్ష రుపాయలు,రెండో విడతలో రెండు లక్షల రుపాయలు బ్యాంకు ద్వారా అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓబిసి రాష్ట్ర కార్యదర్శి గౌడ వాసు, ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి శ్రీనివాస్, ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెల్లి వేణు, పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్, అడేపు రవీందర్, కౌన్సిలర్ బోల్గం నాగరాజు, చెన్నమనేని కమలాకర్,చందు,తడుక విజయ్, మురళి, ప్రకాష్, గాజుల వేణు, సదానందం, రమేష్, శ్రీకాంత్,బాలకృష్ణ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ డ్రామాతోనే కవితకు ఇడి నోటీసులు



**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** రాజకీయ డ్రామాతోనే కవితకు ఇడి నోటీసులు అందించారాని బిఆర్ఎస్ లీగల్ సెల్ పట్టణాధ్యక్షుడు కట్కం వేణుగోపాల్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ చేస్తున్న అభవృద్ధిని చూసి ఓర్వలేక బిజెపి ఈడి నోటీసులు పేరిట భయభ్రాంతులకు గురి చేస్తుందని ఆరోపించారు. బిఆర్ఎస్‌ను తట్టుకునే అవకాశం లేకపోవడంతో ఈడి పేరిట రాజకీయం చేస్తున్నారాని విమర్శించారు. రాబోయే శాసన సభ ఎన్నికల్లో బిఆర్ఎస్ మళ్ళీ అధికారం చేపట్టడం ఖాయమని కోరుట్ల నియోజకవర్గంలో డా.కల్వకుంట్ల సంజయ్ గెలవడం తథ్యమని తెలిపారు.

# పద్మశాలి భవన నిర్మాణ పనులను పరిశీలించిన సర్పంచ్ శారద ప్రవీణ్

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** హుజురాబాద్ మండలంలోని శాలపల్లి-ఇందిరానగర్ గ్రామ సర్పంచ్ కొడిగూటి శారద ప్రవీణ్ శనివారం పద్మశాలి భవన నిర్మాణ పనులను పరిశీలించి, నాణ్యత ప్రమాణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శారద ప్రవీణ్ మాట్లాడుతూ పద్మశాలి కులస్తులకు ఏర్పాటు చేసిన భవన నిర్మాణ పనులు సక్రమంగా నడుస్తున్నాయని, భవన నిర్మాణంలో నాణ్యతతో కట్టాలని వారిని సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు, పద్మశాలి కులస్తులు పలువురు పాల్గొన్నారు.



# హుజురాబాద్ అభివృద్ధి కేసిఆర్‌తోనే సాధ్యం

**- వచ్చే ఐదేండ్లు బిఆర్ఎస్‌దే అధికారం.. విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి**

**- 10కోట్ల రూపాయల నిధులతో నిర్మాణం చేపట్టిన సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి**



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** హుజురాబాద్ నియోజకవర్గంలో అభివృద్ధి సిఎం కేసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వ చొరవతోనే జరిగిందని, వచ్చే ఐదేండ్లు హుజురాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడికౌశిక్‌రెడ్డి అన్నారు. హుజురాబాద్ పట్టణంలో 10కోట్ల రూపాయల ఎస్‌డిఎఫ్ నిధులతో చేపట్టిన సూపర్ బజార్ రోడ్, బండ అంకూస్ రోడ్, డిసిఎంఎస్, ఎల్ఐసి ఆఫీస్ రోడ్, బతుకమ్మ సవుళ్లు, తదితర వార్డుల్లో కొత్తగా నిర్మాణం చేపట్టిన సీసీ రోడ్లను, శనివారం ప్రభుత్వ విప్, ఎమె ్మల్సీ కౌశిక్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర ్భంగా ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు సేవ చేసే అవకాశం తనకు కల్పించాలని, మరోసారి రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రానుందని, నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి జరగాలంటే హుజురాబాద్‌లో బిఆర్ఎస్ అభ్యర్థిగా తనని గెలిపించుకోవాలని కోరారు. వేయి కోట్ల రూపాయల నిధులు తీసుకోవచ్చి అభివృద్ధి చేసి చూపిస్తానని స్పష్టం చేసారు. 10కోట్ల రూపాయలతో హుజురాబాద్‌లో మిని స్టేడియం అన్ని హంగులతో నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. మోడల్ చెరువు పునరుద్దరణ, హుజురాబాద్ మున్సిపాలిటీలో అండర్ గ్రౌండ్ డ్రేనేజీలు, మినీ కలెక్టరేట్ లాంటి మౌళిక వసతులు చేసే బాధ్యత తాను తీసుకుంటానని స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గందె రాధిక, కమీషనర్ సమ్మయ్య, వైస్ చైర్మన్ కొలిపాక నిర్మల, బిఆర్ఎస్ నాయకులు వొడితల ప్రణవ్, కొలిపాక శ్రీనివాస్, కౌన్సిలర్లు కేసిరెడ్డి లావణ్య, కల్లెపల్లి రమాదేవి, తాళ్లపల్లి శ్రీనివాస్, తోట రాజేం ద్ర ప్రసాద్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.



# స్వచ్ఛతా స్పెషల్ క్యాంపెయిన్ 3.0పై వీడియో కాన్ఫరెన్స్



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సెప్టెంబర్ 17 నుంచి 31 అక్టోబర్ వరకు స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ 3.0ను సింగరేణి వ్యాప్తంగా నిర్వహించతలపెట్టిన కార్యక్రమానికి సంబంధించిన విధి విధానాలను, చేయాల్సిన పనులను సంస్థ డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వికె శ్రీనివాస్, డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ జి.వెంకటేశ్వర్ రెడ్డి, ఏరియా జిఎం, నోడల్ అధికారులతో దూర దృశ్య సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో శుభ పరచవలసిన కార్యాలయాలు, వాటి సుందరీకరణ, చెత్తను గుర్తించి పడవేయడం, సరైన పద్ధతులలో రికార్డులను భద్రతపరచడం తదితర అంశాలపై ఏరియా అధికారులతో చర్చించి, తగు సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ, ఎస్‌ఓటూజిఎం అబ్దుల్ సలీం, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం సివిల్ ధనుంజయ, ఇఇ సివిల్ ప్రతాపగిరి రాజు తదితరులున్నారు.

# సంక్షేమ వసతి గృహాలను సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా సంక్షేమ శాఖ సహాయ అధికారిని విజయలక్ష్మి**



**చందుర్తి, ప్రభాతవార్త:** విద్యార్థులు సంక్షేమ వసతి గృహాలను సద్వినియోగం చేసుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి, సంక్షేమ సహాయ అధికారి విజయలక్ష్మి అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో ఎస్సీ సంక్షేమ వసతి గృహాన్ని జిల్లా షెడ్యూలు, కులాల సంక్షేమ శాఖ సహాయ అధికారి విజయలక్ష్మి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్‌లోని విద్యార్థులు హాజరు రిజిస్టర్, స్టాక్ రిజిస్టర్, హాస్టల్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనంను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. సంక్షేమ వసతి గృహాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ రవీంద్ర స్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీపై రైతుల్లో నెలకొన్న సందేహాలు నివృత్తి

**- పదిహేడు గ్రామాల క్లస్టర్ పరిధి రైతు వేధికల్లో సమావేశం**



**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండలంలోని రైతుల్లో నెలకొన్న రుణమాఫీపై సందేహాల నివృత్తి కొరకై ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శనివారం రోజున ఆయా గ్రామాల్లోని క్లస్టర్ పరిధి రైతు వేధికల్లో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వ్యవసాయ అధికారి కె రంజిత్ కుమార్ తెలిపారు. మండల కేంద్రంలోని రైతు వేధికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన విధంగా రైతులందరికి రుణమాఫీ వర్తిస్తుందని, ఈనెల ఆఖరి వరకు అర్హులైన అందరి ఖాతాల్లో రుణమాఫీ సొమ్ము జమ అవుతుందని అన్నారు. యూనియన్ బ్యాంకు మేనేజర్ ఎం అశోక్, కేడీసీసీ బ్యాంకు మేనేజర్ అనిత గార్లు మాట్లాడుతూ రుణమాఫికి సంబంధించిన సందేహాలపై ఆందోళన చెందవద్దని, ఎటువంటి భయాలకు గురికావద్దని, మాఫీకి సంబంధించి రైతులు బ్యాంకుకు అవసరమైన పత్రాలు సమర్పిస్తే సరిపోతుందని అన్నారు. బొమ్మనపల్లి, సుందరగిరి, నవాబుపేట, ముదిమాణిక్యం, ఇందుర్తి గ్రామాల్లో కూడా రైతు వేధికల్లో రుణమాఫికి సంబంధంచిన సందేహాలను వ్యవసాయ విస్తరణ అధికారులు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి, రైసస మండల కోఆర్డినేటర్ పెనుకుల తిరుపతి, ఆయిల్ ఫాం నర్సరీ ఫీల్డ్ ఆఫీసర్ ప్రవీన్‌కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ఆయా గ్రామాల సర్పంచ్, ఎంపిటీసీ, ఉపసర్పంచ్, రైసస గ్రామ కోఆర్డినేటర్లు, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు. రైతులు రుణమాఫీ సందేహాలపై వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించవచ్చని రంజిత్‌కుమార్ తెలిపారు.

# సంక్షేమ వసతి గృహం తనిఖీ




**రుద్రంగి, ప్రభాత వార్త:** రుద్రంగి మండల కేంద్రంలో ఎస్సీ సంక్షేమ వసతి గృహాన్ని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి సంక్షేమ శాఖ సహాయ అధికారి విజయ లక్ష్మి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టళ్ళల్లోని విద్యార్థుల హాజరు రిజిస్టర్, స్టాక్ రిజిస్టర్, హాస్టల్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం, అల్పాహారం ను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ రవీంద్ర స్వామి పాల్గొన్నారు.

# నామమాత్రంగా ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక

**- ఖర్చు కొండంత... రికవరీ గోరంత**

**- సిబ్బంది నిర్లక్ష్యంతో ఉపాధి హామీ లక్ష్యానికి తూట్లు**

**- ఈజిఎస్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసిన అధికారులు**



**ముత్తారం, ప్రభాతవార్త:** ముత్తారం మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో శనివారం ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజావేదికను అధికారులు నిర్వహించారు. 1.03.2021 నుంచి 31.03.2023 వరకు మండలంలో జరిగిన 543 పనులకు గాను 70167354 ఖర్చుపై డిఆర్‌డిఓ శ్రీధర్ ఎపిడి సత్యనారాయణ ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ ప్రజా వేదికను చేపట్టారు. కానీ ఈ ప్రజా వేదిక మాత్రం నామాత్రంగా జరిగినట్లు కనిపిస్తుంది. మండలంలో రెండు సంవత్సరాలలో జరిగిన ఉపాధి హామీ పనుల్లో జరిగిన అవకతవకలను వెలికి తీయడం కోసం ఈ నెల 04 నుంచి 15వ తేదీ వరకు 14 గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీలో జరిగిన పనులను తనిఖీలు చేసి గ్రామ సభలు నిర్వహించారు. ఉపాధి హామీ సామాజిక తనిఖీలకు 1,08,943 రూపాయలు ఖర్చు చేయగా, 34,373 రూపాయలటు మాత్రమే రికవరీ చేశారు. సామాజిక తనిఖీలలో రికవరీ కంటే మూడు రేట్లు ఖర్చు ఎక్కువైందని పలువురు విమర్శిస్తున్నారు. గ్రామాల వారీగా జరిగిన ఉపాధి హామీ పనుల ఖర్చు వివరాలను ప్రజావేదికలో చదివి వినిపించారు. ఈ సందర్భంగా డిఆర్‌డిఓ శ్రీధర్, ఎపిడి సత్యనారాయణ మాట్లాడుతూ ఉపాధి హామీ సిబ్బంది మండలంలో జరిగిన పనులను ఎప్పటికప్పుడ రిజిస్టర్‌లో నమోదు చేస్తూ, ఆన్‌లైన్ చేయాలని సూచించారు. ఉపాధి హామీ ఎపివోతో పాటు సిబ్బంది పని తీరు బాగాలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పనులను ఎప్పటికప్పుడు రిజిస్టర్‌లోనమోదు చేస్తూ ఆన్‌లైన్ చేయాలని సూచించారు. కానీ కొన్నిచోట్ల వేలి ముద్రలు వేస్తున్నారని, మరికొన్ని చోట సంతకాలు చేస్తున్నారని, ఇలాంటి జరగకుండా చూసుకోవాలని అన్నారు. మండలంలో కొన్ని గ్రామాల్లో 90శాతం మొక్కలు దక్కాయని, మరికొన్ని గ్రామాల్లో 40శాతం కూడా బతకలేదని అన్నారు. చనిపోయిన కూలీల పేరు మీద బిల్లుల చెల్లింపులు జరిగాయని, అలాంటి తప్పులు లేకుండా చూసుకోవాలని అన్నారు. ప్రతీ ఒక్కరికి జాబ్ కార్డు అందే విధంగా చూడాలని అన్నారు. అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది సక్రమంగా పని చేసి ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేరేలా చూడాలని అన్నారు. ఏది ఏమైనప్పటికీ ఉపాధి హామీలో జరిగిన పూర్తి అవకతవకలపై అధికారులు చర్యలు తీసుకోకుండా నామమాత్రంగా ప్రజావేదిక నిర్వహించి చేతులు దులుపుకున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. అంతేగాకుండా అటవీ శాఖ మరియు పంచాయతీ రాజ్ శాఖ అధికారులు మాత్రం రికార్డులు అప్పజెప్పకపోవడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంపిపి జక్కుల ముత్తయ్య, డివిఓ కొంరయ్య, అసిస్టెంట్ డివిఓ గణేష్, అంబుడ్స్‌మెన్ శరత్, ఎంపిడిఓ కలికోట శ్రీనివాస్, ఎంపివో బైరి వేణు మాధవ్, హెచ్‌ఆర్‌సి కొంరయ్య, ఎపిఓ దయామణి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు నూనె కుమార్, సర్పంచ్‌లు వేల్పూరి సంపత్ రావు, నెత్తెట్ల మహేందర్, మేడగోని సతీష్ గౌడ్, ఎంపిటిసి పోతిపెద్ది కిషన్ రెడ్డి, ఈజిఎస్ సిబ్బంది తదితరులున్నారు.

# నేరస్థులకు శిక్షలు పడేలా విధులు నిర్వహించాలి

**- అడిషనల్ డిసిపి(పరిపాలన) సి.రాజు**

**కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:** ప్రతినేర సంఘటనలో నిందితులు శిక్షింపబడేలా కోర్టు డ్యూటీ అధికారులు పగడ్బందీ చర్యలు తీసుకోవాలని కరీంనగర్ అడిషనల్ డిసిపి(పరిపాలన) సి.రాజు అన్నారు. శ్రద్దాసక్తులు, ఉత్సాహంతో పనిచేయడం ద్వారా సాధ్యం అవుతుందని పేర్కొన్నారు. శనివారం పోలీస్ కమీషనరేట్ కేంద్రంలో కోర్టు డ్యూటీ అధికారుల(సిడిఓ), సమన్స్ అండ్ వారెంట్స్ అధికారుల శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ డిసిపి(పరిపాలన) సి.రాజు మాట్లాడుతూ.. ప్రతి కేసులోని దశలను సంబంధిత అధికారులకు ఎప్పటికప్పుడూ తెలియజేస్తూ పటిష్టమైన చర్యలు తీసుకోవడం ద్వారా నిందితులు శిక్షింపబడుతారనే విషయాన్ని గుర్తించాలని చెప్పారు. సిడిఓలు కేసులు ఏయే దశల్లో ఉన్నాయో ఎప్పటికప్పుడు సిసిటిఎన్ఎస్‌లో అప్లోడ్ చేయాలని చెప్పారు. ఏరోజు పనిని ఆరోజే పూర్తి చేయాలని, వాయిదా వేయడం పద్ధతి సరైంది కాదని సూచించారు. ఏనేర సంఘటనలైనా సరైన సాక్ష్యాలను సేకరిస్తూ, సాక్ష్యులను సకాలంలో కోర్టుల్లో ప్రవేశపెడుతూ ప్రణాళికబద్ధంగా ముందుకుసాగితే సఫలీకృతం అవుతామనే విషయాన్ని గుర్తించాలని తెలిపారు. నింధితులు శిక్షింపబడటం ద్వారా పోలీస్ శాఖ ప్రతిష్ట పెంపొందడంతోపాటు అన్ని వర్గాల ప్రజల్లో పోలీసుల పట్ల నమ్మకం పెరుగుతుందని పేర్కొన్నారు. నిందితులు శిక్షింపబడటంలో నూతనోత్సాహంతో పనిచేసే సిడిఓలకు ప్రోత్సాహకాలను అందజేస్తామని ప్రకటించారు. ఈనెల 12వ తేదీన తల్లిని చంపిన కొడుకు(నిందితునికి) కేసులో కోర్టు ద్వారా జీవిత ఖైదు శిక్ష విధించబడేలా కృషి చేసిన కొత్తపల్లి పోలీస్ స్టేషన్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ జానకి పోలీస్ కమీషనర్ ఎల్.సుబ్బరాయుడు నగదు రివార్డ్ ప్రకటించారని తెలిపారు. నేరస్థులు




శిక్షింపబడటం ద్వారా నేరాలు నియంత్రణలోకి రావడంతో పాటు, పాత నేరస్థులు నేరాలకు పాల్పడకపోయే అవకాశాలున్నాయని పేర్కొన్నారు. సమన్స్, వారెంట్స్ అధికారులు కోర్టుల ద్వారా అందజేయబడిన సమన్లను, వారెంట్స్‌ను ఎప్పటికప్పుడు అందుకుంటూ వివిధ కేసుల్లో ఉన్న వ్యక్తులకు, నిందితులకు త్వరితగతిన అందజేస్తూ, సంబంధిత కోర్టుల్లో హాజరుపరిచేలా ప్రణాళికబద్ధంగా విధులు నిర్వహించావలని కోరారు. దీని ద్వారా నిందితులకు శిక్షలు పడడమే కాకుండా పెండింగ్‌లో ఉన్న కేసుల సంఖ్య తగ్గి, సమాజంలో పోలీస్ శాఖ ప్రతిష్ట పెరుగుతుందని తెలిపారు. సీడీఓలతోపాటు ఇతర విభాగాలకు చెందిన అధికారులు విధుల పట్ల తమలో నెలకొన్న అనుమానాలను సంబంధిత అధికారుల ద్వారా నివృత్తి చేసుకోవాలని, టెక్నాలజీ పరంగా తమకు సేవలనందించేందుకు కమిషనరేట్ కేంద్రంలో ఐటీ సెల్ విభాగాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఏసీపీ పి.కాశయ్య, సిసిఆర్‌బి ఎస్ఐ నరేష్‌రెడ్డి తదితర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ విద్యార్థినికి జిల్లా స్థాయి సైన్స్ సెమినార్‌లో ప్రథమ బహుమతి

**- రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక**

**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:** కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో పాఠశాలకు చెందిన విద్యార్థిని రాష్ట్ర స్థాయి సైన్స్ సెమినార్‌కు ఎంపికైన సందర్భంగా శనివారం ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్యఅతిధిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు సైన్స్ అనేది తప్పనిసరి అంశమని, దాని



సాధించిన సంచలనాత్మక నమూనాలను, ప్రదర్శనలను రూపొందించిన్నట్లైతే అద్భుతమైన ఫలితాలను సాధించవచ్చని చెప్పారు. ఈ క్రమంలో శుక్రవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని జిల్లా సైన్స్ మ్యూజియంలో ఎస్‌సిఇఆర్‌టి(స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసర్చ్ అండ్ ట్రేనింగ్ హైదరాబాద్) వారి సౌజన్యంతో నిర్వహించబడిన జిల్లా స్థాయి సైన్స్ సమినార్‌లో పాఠశాలకు చెందిన ఎం.శ్రీహాసిని 9వ తరగతి విశేష పరిజ్ఞానాన్ని ప్రదర్శించి న్యాయనిర్ణేతల మన్ననలను పొంది జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతిని కైవసం చేసుకోవడమే కాకుండా త్వరలో నిర్వహించబడే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనడానికై అర్హత సాధించడం కరీంనగర్ జిల్లాకే గొప్ప గర్వకారణమని చెప్పారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా పాఠశాలలో గొప్పగా, స్ఫూర్తిదాయకంగా సన్మాన మహోత్సవాన్ని నిర్వహించి పుష్పగుచ్ఛంతో పాటు జ్ఞాపికను ప్రదానం చేసి శుభాభినందనలు తెలియజేశారు. రాష్ట్ర స్థాయిలోను విజయఢంకా మ్రోగించి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించి నైపుణ్యానికి ప్రతీకగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్‌లో మట్టి గణపతులపై అవగాహన సదస్సు

**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:** గణపతి పూజ చాలా మహిమాన్వితమైనదని, సకల శుభాలను ప్రసాదించేదని పాఠశాల నిర్వాహకులు వి.మల్లారెడ్డి అన్నారు. శనివారం వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్నెక్స్ట్ వేద బ్రాహ్మణుల వేద మంత్రాల మధ్య పండుగ వాతావారణాన్ని తలపించే విధంగా వినాయక చవితిని పురస్కరించుకొని ఏర్పాటు చేసినటువంటి ముందస్తు వినాయకచవితి ఉత్సవ్‌ను శాస్త్రోక్తంగా వేదమంత్రాలతో జ్యోతి



ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పండుగలలో వినాయకచవితికి ప్రత్యేకత ఉన్నదని, చవితి పండుగ ఎంతో ప్రాశస్త్యమైనదని చెప్పారు. ప్రజలందరూ పర్యావరణ హితంగా మెదలాలని, పర్యావరణ పరిరక్షణే ప్రధాన విధిగా భావించి ముందుకు సాగాలని కోరారు. ఉత్సవాలు అనగానే చాలా మంది అవగాహన లేకుండా ఖర్చులు చేస్తారని, దానిని విస్మరించి ఆధాయ వనరులను పెంపొందించుకునే దిశ పయనించాలని వారు చెప్పారు. మట్టి విగ్రహాలను పూజించడం వలన ముల్లోకాల్లో పూజలు చేసినంత ఫలితం వస్తుందని, పలు పురాణాల్లో స్పష్టంగా లిఖించబడినదని గుర్తుచేస్తూ, ప్రతి ఒక్కరు ఉత్సవాలలో మట్టి గణపతిని ప్రతిష్ఠించి పర్యావరణ పరిరక్షకులుగా ఉండాలని పిలుపునిచ్చారు. సమాజానికి చేయుతనివ్వటానికై, నిర్వాహకుల్లో ఉత్సహం నింపటానికై పాఠశాలలో మట్టి గణపతి ఉత్సవాన్ని వేడుకగా ఆనందోత్సవాల విద్యార్థుల కేరింతల నడుమ నిర్వహించామని తెలిపారు. ప్రతి ఒక్కరు మట్టి గణపతిని పూజించాలని, ప్రకృతి మిత్రునిగా వ్యవహరించాలని చెప్పారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి నృత్యాలు చాలా ఆకర్షింపజేశాయి. స్వామివారికి ప్రీతి పాత్రమైన మహా అభిషేకం, సిద్ది బుద్ది కళ్యాణం, హోమం, మహాప్రసాదం చేపట్టి పండుగ వాతావర్ణాన్ని రెట్టింపు చేశారు. సదస్సులో భాగంగా విద్యార్థుల చేత మట్టి గణపతికి జై, మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుం అని నినాదాలు చేయించి స్ఫూర్తి నింపారు. వేడుకలను మరింత ఉత్సాహపరిచే విధంగా సుమారు 60 మంది విద్యార్థులు వివిధ దేవతామూర్తుల రూపాల్లో విచ్చేసి భక్తి వాతావరణాన్ని రెట్టింపు చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు

# అచీవర్స్ పాఠశాలలో ఘనంగా వినాయక చవితి వేడుకలు

**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:** కోతిరాంపూర్‌లోని అచీవర్స్ యాక్టివ్ పాఠశాలలో వినాయక చవితి వేడుకలను చాలా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా విద్యార్థులు ప్లకార్డులు, మట్టి వినాయక ప్రతిమలతో ఊరేగింపు నిర్వహించి మట్టి వినాయక ప్రతిమలని పూజించాలని, తద్వారా పర్యావరణానికి మేలు చేయాలని కోరారు. అనంతరం రసాయనాలు కలిపిన వినాయక ప్రతిమలను వాడడం వలన కలిగే అనర్థాలను, పర్యావరణ కాలుష్యాన్ని తమ పాటలు, నాటికలు, నృత్యాల ద్వారా వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సిహెచ్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. రసాయనాలు కలిపిన వినాయక ప్రతిమలను వాడడం వలన కలిగే అనర్థాలను తెలియజేయడానికి, ప్రతి సంవత్సరం ప్రజలలో అవగాహన కలిగించడానికి ర్యాలీ నిర్వహించి తద్వారా ప్రజలలో చైతన్యం తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నామని తెలియజేశారు. అంతేకాకుండా ఇంటి వద్ద విద్యార్థులు, వారి తల్లిదండ్రులచే మట్టి వినాయక ప్రతిమలను పూజించి వాటి యొక్క ఫోటోలను పాఠశాల గ్రూప్‌లో పంపించవలసిందిగా కోరారు. ఈ విధంగా వాళ్లలో పర్యావరణాన్ని రక్షించే దిశగా అడుగులు వేసేలా చేస్తున్నామని చెప్పారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్.పల్లవి మాట్లాడుతూ.. పర్యావరణ హిత వినాయక ప్రతిమలను అయిన మట్టి వినాయక ప్రతిమలను విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాలలో బ్లిస్‌బాష్-2023 మేనేజ్మెంట్ మీట్ వేడుకలు

**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** రాజశ్రీ కన్వెన్షన్‌లో అల్ఫోర్స్ మహిళా డిగ్రీ, పిజి కళాశాల విద్యార్థినులు అల్ఫోర్స్ బ్లిస్‌బాష్-2023 పేరున మేనేజ్మెంట్ మీట్‌ని నిర్వహించారు. ఈ వేడుకలకు వి.రవీందర్ అధ్యక్షత వహించగా ఐపీఈ ప్రొఫెసర్, మేనేజ్మెంట్ ప్రోగ్రాం హెడ్ వై.రామకృష్ణ ముఖ్యఅతిధిగా విచ్చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ.. మహిళలకు స్వాభావికంగా నిర్వహణ సామర్థ్యాలు ఉంటాయని, వాటిని పెంపొందించుకోవడానికి, ఐఐఎం లాంటి ప్రతిష్ఠాత్మక యూనివర్సిటీలలో ప్రవేశాలను పొందడానికి క్యాట్, మ్యాట్ లాంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు సన్నద్ధం అవ్వాలని, విద్యార్థి దశలోనే జీవితానికి గమ్యాన్ని నిర్దేశించుకోవాలని, దానిని సాధించడానికి వచ్చే అడ్డంకులను అధిగమించేలా ప్రణాళికలు వేసుకోవాలని సూచించారు. కరెస్పాండెంట్ వి.రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ.. బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విద్యార్థినులు ఉద్యోగం కోసం అన్వేషణ కాకుండా ఉద్యోగాలు ఇచ్చేస్థాయికి రావాలని, దానికోసమే కళాశాలలో నిర్వహిస్తున్న వివిధ నైపుణ్య శిక్షణలను



ఉపయోగించుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థినులు చేసిన సాంస్కృతిక నృత్యాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గోళి శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.విజయలక్ష్మి, జి.చంద్రశేఖర్‌రెడ్డి, కోఆర్డినేటర్ గుండా శ్రీనివాస్, యుస్వప్న, అధ్యాపక బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.



# సిపికి ఫిర్యాదు చేసిన రమ్య రావు రెగులపాటి

**- దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలి : రమ్య రావు రెగులపాటి**

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** శుక్రవారం రాత్రి నగరంలోని రాంనగర్, ఎస్ఆర్ఆర్ కళాశాల వద్ద కొందరు గుర్తు తెలియని వ్యక్తులు విజయభేరికి సంబంధించిన తన పోస్టర్లు గోడలకు అంటిస్తుండగా వచ్చి దాడి చేయడంపై శనివారం కాంగ్రెస్ సీనియర్ నేత రమ్య రావు రేగులపాటి పోలీస్ కమీషనర్‌ని కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రమ్యారావు మాట్లాడుతూ.. ఇలాంటి చర్యలు పిరికిపందల చర్యలని అన్నారు. తనకు రాజకీయంగా ఓర్వలేని వ్యక్తులు దమ్ముంటే తనతో నేరుగా కొట్లాడాలని సవాలు విసిరారు. ఇలాంటి పిరికిపంద చర్యలకు భయపడేది లేదని, ఏది ఏమైనా రాజకీయంగా న్యాయపరంగా ఎదుర్కొని ఎన్నికల్లో పోటీ చేసి తీరుతానని అన్నారు.



# కాంగ్రెస్ పార్టీ విజయభేరి సభను విజయవంతం చేయాలి

**- బల్మూరి వెంకట్ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలి**

**- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య**

జమ్మికుంట, ప్రభాత వార్త:



కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం తుక్కుగూడలో నిర్వహించే కాంగ్రెస్ విజయభేరి సభను విజయవంతం చేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య అన్నారు. శనివారం జమ్మికుంటలో పట్టణ, మండల ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లిలోని ఇందుశ్రీ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కసుబోజుల వెంకన్న, మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హజరైనా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య మాట్లాడుతూ.... మన రాష్ట్రంలో సిడబ్ల్యూసి సమావేశం ఏర్పాటు చేయడం ఎంతో గర్వకారణమనిఅన్నారు. రాహుల్ జోడో యాత్రతో కాంగ్రెస్ శ్రేణులలో జవసత్వాలు నిండటంతో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిందని, మన వద్ద అందరూ కలిసికట్టుగా ఉండి మన పార్టీ అభ్యర్థి బల్మూరి వెంకట్ ను గెలిపించడం కోసం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరూ శక్తి వంచన లేకుండా కృషి చేయాలని కోరారు. 17న తుక్కుగూడలో జరగబోయే సోనియా గాంధీ సభను విజయవంతం చేద్దామని అన్నారు. బూత్ కమిటీలు త్వరలో నియమించడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కసుబోజుల వెంకన్న మాట్లాడుతూ.... ఎటువంటి బేజాశాలు లేకుండా కలిసి పనిచేద్దాం అని అన్నారు. మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ.... కార్యకర్తలు అందరూ కష్టపడాలని మన పార్టీని మనం కష్టపడి గెలిపించుకోవాలని అన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్యకు, పట్టణ అధ్యక్షులు కసుబోజుల వెంకన్న కు, మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావులను ఘనంగా నాయకులు, కార్యకర్తలు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య, పట్టణ అధ్యక్షులు కసుబోజుల వెంకన్న, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ చైర్మన్ ఎండి. సలీం పాషా, ఎన్ఎస్‌యుఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి. ఇమ్రాన్, మాజీ మార్కెట్ కమిటి డైరెక్టర్ ఎండి. సలీం, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఫిషర్ మెన్ కార్యదర్శి పింగిళి రాకేష్, రాష్ట్ర గౌడ సంఘం నాయకులు పైడిపల్లి అయోధ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు సింగిరెడ్డి రంజీత్ రెడ్డి, సీనియర్ నాయకులు చిన్నింటి నాగేంద్ర, బుర్ర కుమార్, ఎర్రబెల్లి తిరుపతి రావు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మాజీ రాజ్యసభ సభ్యుడు స్వర్గీయ వొడితల రాజేశ్వర్‌రావు జయంతి వేడుకలు..

**- రాజేశ్వర్‌రావు చేసిన సేవలు మనవలేనివి**

**- మాజీ రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మికాంతారావు**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

దివంగత నేత, మాజీ రాజ్యసభ సభ్యుడు స్వర్గీయ వొడితల (సింగపూర్) రాజేశ్వర్‌రావు చేసిన సేవలు మరవలేనవని మాజీ రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మి కాంతారావు అన్నారు. హుజురాబాద్ మండలం సింగాపూర్ కిట్స్ (కమల ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) కళాశాలలో సింగపూర్ రాజేశ్వర్‌రావు జయంతి సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ కె శంకర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కెప్టెన్ లక్ష్మి కాంతారావు, హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్‌లు హజరై, రాజేశ్వర్‌రావు చిత్రపటానికి పూలమాలలు వేసిన ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మి కాంతారావు, హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌లు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇంజనీరింగ్ విద్యను అందించాలని ముఖ్య ఉద్దేశంతో ఈ కళాశాలను రాజేశ్వర్‌రావు ఆలోచన విధానము ప్రకారం ప్రారంభించామని అన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఇంజనీరింగ్ విద్య అందిం చుటకు అన్ని విధాల సదుపాయాలు ఈ కళాశాలలో ఉన్నాయని, అన్ని సదుపాయాలు ఇక్కడ సదుపాయాలు ఇక్కడ కలిగించడం వేయ ప్రయాసతో కూడుకున్నదని లక్ష్మి కాంతారావు అన్నారు. ఎంతో మంది విద్యార్థినీ, విధ్యార్థులు ఇక్క విద్యను అభ్యసించి దేశ విదేశాలలో సమర్ధవంతంగా పనిచేస్తున్నారని లక్ష్మికాంతారావు అన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ కె శంకర్ మాట్లాడుతూ కళాశాల నాక్ ఎ++ గుర్తింపు



పొందినదని, సిఎస్ఈ, ఈసిఈ, ఈఈఈ, కంప్యూటర్ సైన్స్ ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ మూడు ఇంజనీరింగ్ విభాగాలుగా ఎన్‌బిఏ గుర్తింపు పొందాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కిట్స్ ఎడ్యేకేషన్ సొసైటీ మెంబర్లు సతీష్‌కుమార్, డాక్టర్ కె శంకర్, జీవి రామకృష్ణరావు, డాక్టర్ వి సుశాంత్, వి ఇంద్రనీల్, డాక్టర్ రమణయ్య, సత్యనారయణరావు, డాక్టర్ ఎం వి సతీష్‌కుమార్, గౌరి దేశ్పాండేలతో పాటు వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విధ్యార్థినీ, విధ్యార్థులు పాల్గొన్నారు.

# చరిత్రను వక్రీకరిస్తే కాలగర్భంలో కలిసిపోతారు..

**-జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి**

జమ్మికుంట, ప్రభాత వార్త:



భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి నుండి విముక్తి కోసం నాడు చేసిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని మతం రంగు పులిమి చరిత్రను వక్రీకరిస్తే బిజెపికి ప్రజల చేతిలో గుణపాఠం తప్పదని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి అన్నారు. శనివారం పాత మార్కెట్ ఆవరణలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్స వాల్లో భాగంగా కొప్పుల శంకర్ అధ్యక్షతన సభ జరిగింది. ఈ సభకు ముఖ్య అతిధిగా విచ్చేసిన సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ నిజాం నిరంకుశత్వానికి దొరలకు, భూస్వాములకు వ్యతిరేకంగా ప్రజలే సాయుధులై తిరగబడి 3000 గ్రామ స్వరాజ్యాలను ఏర్పాటు చేసుకుని, 10 లక్షల ఎకరాల భూమి పంపిణీ చేసి 4000 మంది అమరులైన రైతాంగ పోరాటం చరిత్ర అసాధారమణమైందన్నారు. తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో భూపోరాటాలు, ఇండ్ల స్థలాల పోరాటాలు ఉధృతం చేస్తామని, స్థానికంగా ఎక్కడికి ఎక్కడ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నికరమైనటువంటి రాజీలేని పోరాటాలు కొనసాగిస్తామని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులేనని ఈ చరిత్రను ఎవరూ చెరిపివేయలేరని పేర్కొన్నారు. ముమ్మాటికి నాటి సెప్టెంబర్ 17 విలీన దినమేనన్నారు. తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో భూ పోరాటాలు ఇండ్ల స్థలాల పోరాటాలు ఉధృతం చేస్తామని, స్థానికంగా ఎక్కడికి ఎక్కడ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నికరమైనటువంటి రాజీలేని పోరాటాలు కొనసాగిస్తామని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులేనని ఈ చరిత్రను ఎవరూ చెరిపివేయలేరని పేర్కొన్నారు. ఈ సిపిఎం జోన్ కార్యదర్శి శీలం అశోక్, జోన్ కమిటి సభ్యులు కొప్పుల శంకర్, దండిగారి సతీష్, బాసిర సంపత్ రావు, తిప్పరబోయిన శ్రీకాంత్, జక్కుల రమేష్, నాయకులు రావుల ఓదెలు, బిజిగిరి శ్రీకాంత్, మారేపల్లి కిరణ్, గీరా రాజకుమారి, కన్నం సదానందం, సారయ్య, మల్లయ్య, వైకుంఠం, రవీంద్ర రావు, పి. అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు ఆధ్వర్యంలో ఎంపిడివో వినతి పత్రం

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్‌కు శనివారం మండల సిఐటియు ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలపై సమ్మె నోటీస్‌ను మండల సిఐటియు అధ్యక్షుడు పిల్లి రవి యాదవ్‌తో పాటు కార్మికులు వెంకటేష్, కిషన్ రావు, రాజేష్, మల్లయ్య, జంపయ్య, కొమురయ్య, శంకర్, సదయ్యలు అందజేశారు. ఈ సందర్భంగా రవి యాదవ్ మాట్లాడుతూ గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే అక్టోబర్ 2న నుండి నిరవధిక సమ్మెను కొనసాగిస్తామని వినతి పత్రంలో పేర్కొన్నారు.




# ఋణమాఫీపై అవగాహన సదస్సులు

ప్రభాతవార్త, ఇల్లందకుంట :



మండల వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఇల్లందకుంట మండలంలోని అన్ని రైతు వేదికలలో పంట ఋణమాఫీపై బ్యాంకర్లతో అవగాహన సదస్సులను శనివారం నిర్వహించారు. రైతులతో ముఖాముఖిగా ఏర్పాటు చేసిన ఈ సదస్సులలో రైతులకు ఋణాలు ఇచ్చిన అన్ని బ్యాంకుల ప్రతినిధులు హాజరై ఋణమాఫీపై రైతులలో ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. ఇప్పటి వరకు లక్ష లోపు ఋణాలను ప్రభుత్వం వారి లోన్ ఖాతాలలో జమ చేసిందని, ప్రస్తుతం లక్ష రూపాలయలకు పైన ఋణాలు తీసుకున్న వారి ఖాతాలలో మాఫీ అమౌంట్‌లను వేస్తుందని అన్నారు. అలాగే ఒకే రేషన్‌కార్డ్‌లో ఉన్న కుటుంబ సభ్యులు తీసుకున్న పంట ఋణంపై కేవలం లక్ష రూపాయల వరకు మాత్రమే ఋణమాఫీ వర్తిస్తుందని, వాటి చెల్లింపు ప్రక్రియలు కూడా కొనసాగుతున్నాయన్నారు. అంతే కాకుండా ఋణమాఫీకి అర్హత కలిగి ఉండి అకౌంట్‌లు క్లోజ్ అయిన వారి అమౌంట్‌లను సైతం వారి రైతుబంధు అకౌంట్‌ల ద్వారా గాని, లేదా ఎన్‌పిసిఐ ఆధార్ మ్యాపింగ్ ప్రక్రియ ద్వారా వారి అకౌంట్‌లలో మాఫీ అమౌంట్‌లను జమచేస్తామని అన్నారు. రైతులకు తదుపరి కూడా ఇంకా ఏమైనా సందేహాలు ఉంటే బ్యాంకులకు వెళ్లి నివృత్తి చేసుకోగలరని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలువిజ్ఞాన బండారాలు

**-జెడ్పిటిసి శ్యాం**

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



గ్రంథాలయాలు విజ్ఞాన బండారాలు అని జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాంఅన్నారు. జమ్మికుంట మండలంలోని మాచనపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని శనివారం జెజెడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం ముఖ్య అతిధిగా హజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాచనపల్లి గ్రామంలో గ్రంథాలయాలు ఏర్పాటు చేసినందుకు ఆనందంగా ఉందని అన్నారు. ఈ గ్రంథాలయాన్ని గ్రామ ప్రజలు, యువకులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఆధునిక ప్రపంచీకరణలో గ్రంథాలయాలు మరుగున పడ్డాయని వారు విచారణ వ్యక్తం చేశారు. గ్రంథాలయాలు విజ్ఞాన గనులు అని అన్నారు. గ్రంథాలయాలు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేయాలని జిల్లా గ్రంథాలయ అధికారులను ఆయన కోరారు. వారు సానుకూలంగా స్పందించారు. గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలను వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. గ్రంథాలయాన్ని మంజూరు చేసినందుకు జిల్లా గ్రంథాలయ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట ఎంపిపి దొడ్డే మమత ప్రసాద్, జమ్మికుంట గ్రంథాలయ శాఖ లైబ్రెరీ అధ్యక్షులు కనకలక్ష్మి, మాచనపల్లి సర్పంచ్ కల్పనా తిరుపతి రెడ్డి, ఎంపిటిసి రాజారావు, ఉప సర్పంచ్ శ్రీకాంత్, బండారి రమ సదానందం, ముస్తఫా గ్రామ ప్రజలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులయ్యే బిఆర్ఎస్‌లో చేరికలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

తెలంగాణలో సిఎం కెసిఆర్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులయ్యే బిఆర్ఎస్‌లో భారీగా చేరుతున్నారని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే నివాసంలో పెద్దంపేట గ్రామానికి చెందిన బిజెపి నాయకులు బండి మహేష్ గౌడ్‌తోపాటు అలిశెట్టి శ్రీనివాస్, మల్లేష్, సతీష్‌లు ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ సిఎం కెసిఆర్ పాలన పట్ల తెలంగాణ ప్రజలంతా పూర్తి విశ్వాసంతో ఉన్నారని, దేశంలో ఏ రాష్ట్రంలో జరగని ప్రగతి తెలంగాణలో సిఎం కెసిఆర్ నాయకత్వంలో జరుగుతుందని, వారి పాలనకు ఆకర్షితులయ్యే ఇతర పార్టీల నాయకులు బిఆర్ఎస్‌లో చేరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొలిపాక మధూకర్ రెడ్డి, అచ్చ వేణు తదితరులున్నారు.



# పర్యావరణ హితానికి మట్టి వినాయకులను పూజించండి

**- సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



పర్యావరణ హితానికి మట్టి వినాయకులను పూజించాలని సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎల్‌వి. సూర్యనారాయణ పిలుపునిచ్చారు. వినాయక నవరాత్రులను పురస్కరించుకొని సింగరేణి ఆర్జీ 2 ఏరియా జిఎం కార్యాలయం నందు సింగరేణి యాజమాన్యం, తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారి సౌజన్యంతో ఉద్యోగులకు పర్యావరణ హిత మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఉచితంగా మట్టి గణపతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సింగరేణి యాజమాన్యం పర్యావరణ పరిరక్షణ కోసం ఎంతగానో కృషి చేస్తుందని, ఇందులో భాగంగా పర్యావరణ హిత మట్టి వినాయకులను ఉచితంగా అందించి ప్రోత్సహిస్తుందని ఆయన అన్నారు. పర్యావరణానికి హానీ కలిగించే విగ్రహాలు కాకుండా మట్టి గణపతి విగ్రహాలను వాడి పూజించాలని వారు అన్నారు. మన ఏరియాలో 370 మట్టి గణపతి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు రూపొందించిన పర్యావరణ హిత మట్టి గణపతి విగ్రహాల ప్రచార గోడ ప్రతిని ఏరియా జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ విడుదల చేశారు. అదేవిధంగా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో సేవా సమితి ఆధ్వర్యంలో సేవా భవన్‌లో కూడా మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధికారులు జి.రాజేంద్ర ప్రసాద్, సురేష్ బాబు, ధనుంజయ, మురళీకృష్ణ, దేశాయి నాయక్, అనిల్ కుమార్, షరీఫ్ మహమ్మద్, వేణుగోపాల్, వంశీధర్, మండల శ్రీనివాస్, తిరుపతి రెడ్డి,నాయకులు చిప్ప సత్యనారాయణ, రాజారత్నయ్య, వి.కుమారస్వామి, దావు రమేష్, రామ్ సాగర్, పి.రాజలింగం తదితరులున్నారు.

# సర్వ శిక్షా అభియాన్ ఉద్యోగులకు ఆర్థిక సహాయం

చందుర్తి, ప్రభాతవార్త.

సర్వశిక్షా అభియాన్ ఉద్యోగులు తమ ఉద్యోగాలకు భద్రత కల్పించాలని కోరుతూ సమ్మె నిర్వహిస్తుండగా, వారికి చందుర్తి, రుద్రంగి మండల ఉపాధ్యాయులు 30వేల ఆర్థిక సహాయాన్ని శనివారం మండల రిసోర్స్ పర్సన్ కట్కూరి వినయ్‌కు అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బోయినపల్లి తిరుపతి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో, తెలంగాణ ఆవిర్భావం తరువాత ముఖ్యమంత్రి కెసిఆర్ అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన మాట ప్రకారం సర్వ శిక్షా అభియాన్ ఉద్యోగులను రెగ్యూలర్ చేయాలని, కనీస బేసిక్ స్కేల్‌లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చందుర్తి, రుద్రంగి మండలాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గుర్రం మల్లారెడ్డి, అంజిబి శంకర్, ప్రతాప నవీన్, ఉపాధ్యాయ నాయకులు ఎడ్ల కిషన్, మందాడి శ్రీనివాస్ రెడ్డి, ముల్కల శ్రీనివాస్, బారాజు రమణారెడ్డి, పుప్పాల శ్రీనివాస్ చారి, కోరేపు శ్రీనివాస్, ఉపాధ్యాయ ఐక్య వేదిక కన్వీనర్ విక్కుర్తి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## పాస్టర్‌కు నూతన సైకిల్ అందించిన ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం కార్పొరేషన్ 37వ డివిజన్‌కు చెందిన డానియల్ సైకిల్ ఇటీవల దొంగతనంకు గురి కాగా, పాస్టర్ పడుతున్న ఇబ్బందులను రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శనివారం ఎమ్మెల్యే నివాసంలో పాస్టర్‌కు నూతన సైకిల్‌ను ఎమ్మెల్యే అందించారు. రామగుండం నియోజక వర్గంలోని పేదలకు తాను ఎల్లవేళలా అండగా నిలుస్తానని అన్నారు.

## విద్యార్థులకు అల్పాహారం పంపిణీ

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారం పంపిణీ కార్యక్రమాన్ని ఎంపిటిసి పులి రేణుక సత్యం ప్రారంభించారు. సత్య సాయి సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు మధుసూదన్ సాయి జన్మదినం సందర్భంగా విద్యార్థులకు మిల్లెట్ పట్టీలు, రాగి జావా తయారు చేసి అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిటిసి పులి రేణుక సత్యం మాట్లాడుతూ ఆరోగ్యకరమైన అల్పాహారం శరీరానికి శక్తిని ఇస్తుందని అన్నారు. రక్తంలో చక్కెరను గ్లూకోస్ నింపుతుందని, అల్పాహారం శారీరక, మానసిక ఆరోగ్యానికి శ్రేష్ఠమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు బోయినపల్లి తిరుపతి, విక్కుర్తి లక్ష్మీనారాయణ, ఉపాధ్యా యులు కంటె మల్లయ్య లక్ష్మీనారాయణ, రమేష్, నరేష్, ముఖేష్, రవి, చంద్రకళ, మమత, స్వప్న, సిరికొండ శ్రీనివాస్, మర్రి రాజు తదితరులున్నారు.

## అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లో అర్హుల ఎంపిక

ముస్తాబాద్, ప్రభాతవార్త.

మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశాన్ని అధికారుల తీరును నిరసిస్తూ ప్రతిపక్ష పార్టీల ఎంపిటిసిలు, సర్పంచ్‌లు సమావేశాన్ని బహిష్కరిస్తున్నామని చెప్పి సభ నుంచి బయటకు వెళ్లిపోయారు. ఎంపిడిఓ కార్యాలయం ముందు మీడియాతో మాట్లాడిన ప్రతిపక్ష నాయకులు బిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాల అర్హుల ఎంపిక ప్రక్రియను అధికారులు, అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లో ఎంపిక చేశారని, ఎంపిటిసి సభ్యుడు చర్లపల్లి శ్రీనివాస్ ఆరోపించారు. ఇటీవలి కాలంలో బిసి బంధు, మైనారిటీ బంధు, గృహలక్ష్మి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో ప్రతిపక్ష పార్టీల ఎంపిటిసి, సర్పంచ్‌లకు ఏ మాత్రం సమాచారం లేకుండా అధికారులు వ్యవహరించారని, అధికార పార్టీ నాయకుల వద్ద మాత్రం అధికారులు ఎంపిక చేసిన అభ్యర్థుల లిస్ట్ ఎలా ఉంటుందని ప్రశ్నించారు. అధికారులు ప్రతిపక్ష పార్టీ ప్రజాప్రతినిధులకు కనీస గుర్తింపు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ విషయంలోనూ ప్రతిపక్ష పార్టీ ప్రజాప్రతినిధులు లేకుండానే చెక్కుల పంపిణీ చేస్తూ మమ్ములను అగౌరవ పరుస్తున్నారని ఆరోపించారు. అలాగే మండలానికి గతంలో హామీ ఇచ్చిన ముప్పై పడకల ఆసుపత్రి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మినీ స్పోర్ట్స్ స్టేడియం, ఐటిఐ కళాశాల, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కాంప్లెక్స్, లైబ్రరీ, పార్క్ ఇలా ముస్తాబాద్‌కు ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని ప్రభుత్వంపై మండిపడ్డారు. బిసి బంధు, మైనారిటీ బంధు, గృహలక్ష్మి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో రాజకీయ జోక్యాన్ని నిరసిస్తూ అధికారుల వైఖరిని తప్పుపడుతూ మండల సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్లు ప్రతిపక్ష పార్టీ ప్రజాప్రతినిధులు తెలిపారు. సమావేశాన్ని బహిష్కరించిన వారిలో కాంగ్రెస్ పార్టీ ఎంపిటిసిలు చర్లపల్లి (గుండెపల్లి) శ్రీనివాస్, దుబ్బాక స్వేచ్ఛ, చిట్టబోయిన లలిత, బిజెపి ప్రజాప్రతినిధులు ఎంపిటిసి సొల్లు లలిత, సర్పంచ్‌లు చిట్నేని సరిత, చెర్లపల్లి రజిత తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త

## ఉత్తమ గ్రామ పంచాయతీల సర్పంచ్, సెక్రటరీలకు సన్మానం

ముస్తాబాద్, ప్రభాతవార్త.



శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ 2023 కింద జిల్లా స్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, సెక్రటరీలను జిల్లా పరిషత్ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవ రెడ్డి ఘనంగా సన్మానించారు. అందులో భాగంగా ముస్తాబాద్ మండలానికి చెందిన నామాపూర్ గ్రామ సర్పంచ్ వెల్ముల విజయరాంరెడ్డి, సెక్రటరీ సౌజన్య, ముస్తాబాద్ పట్టణానికి చెందిన సర్పంచ్ గాండ్ల సుమతి, ఇన్‌ఛార్జి ఈవో శ్రీనివాస్‌లను ఉత్తమ గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దినందుకు అభినందిస్తూ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ పల్లెలు బాగుంటేనే రాష్ట్రం, దేశం బాగుంటుందని సిఎం కెసిఆర్ ప్రతీ గ్రామ పంచాయతీకి ట్రాక్టర్, నర్సరీ, పల్లె ప్రకృతి వనం, వైకుంఠధామం, డంపింగ్‌యార్డ్‌లను ఏర్పాటు చేసి, దేశంలోనే ఎక్కడా లేని విధంగా పల్లెలను బాగు చేశారని, స్థానిక మంత్రి కెటిఆర్ సహకారంతో మరింత వేగంగా అభివృద్ధిలో ముందుకు వెళ్లామని, ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డుల్లో గ్రామ పంచాయతీ సెక్రటరీల, సర్పంచ్‌ల కృషి ఎనలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ వైస్‌చైర్మన్ సిద్ధం వేణు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, జిల్లా ప్రజా పరిషత్ సిఈవో, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గౌతం రెడ్డి, డిపిఒ రవీందర్, డీఆర్‌డీఓ, స్వచ్ఛ భారత మిషన్ బాధ్యులు సురేష్, ఎంపిపిలు, జడ్పిటిసిలు, ఎంపిడిఓలు, ఎంపిఓలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌జిఎఫ్ క్రీడలలో సత్తా చాటిన ఐపిఎస్ పాఠశాల విద్యార్థులు

సుల్తానాబాద్, ప్రభాతవార్త.




మండల కేంద్రంలోని సెయింట్ మేరీ పాఠశాలలో మూడు రోజుల పాటు జరిగిన మండల స్థాయి క్రీడల్లో సుల్తానాబాద్ ఇండియన్ పబ్లిక్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభ కనబరిచి సత్తా చాటారు. సుల్తానాబాద్ మండలం ఎస్‌జిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో అండర్ 17 ఇయర్స్ బాలికలు మొదటి బహుమతి, అండర్ 17 ఇయర్స్ బాలుర మొదటి బహుమతి, అండర్ 14 ఇయర్స్ బాలురు మొదటి బహుమతి సాధించగా, వాలీబాల్ పోటీలలో అండర్ 14 ఇయర్స్ బాలికలు రెండో బహుమతి సాధించారు. అదేవిధంగా కోకో పోటీలలో అండర్ 14 ఇయర్స్ బాలికలు మొదటి బహుమతి గెలుపొందగా, అండర్ 14 ఇయర్స్ బాలికలు రెండవ బహుమతి గెలుపొందారు. వీరిని పాఠశాల కరస్పాండెంట్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపాల్ క్రిష్ణ ప్రియా, విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడలలో ఆసక్తి కనబరిచి రాణించాలని కోరారు. క్రీడల వల్ల శరీరానికి కావాల్సిన వ్యాయామం, ఆరోగ్యం, ధృఢంగా ఏర్పడుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, ఇక్బాల్, శివ, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేలా మద్దతు తెలుపాలి

**-చొప్పదండి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ మేడిపల్లి సత్యం**

రామడుగు ప్రభాతవార్త:

మండలంలోని రుద్రారం రంగసాయిపల్లి గ్రామాలలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా చొప్పదండి కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జ్ మేడిపల్లి సత్యం కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేలా మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా మేడిపల్లి సత్యం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని, ఐదువందల రూపాయలకే సిలెండర్ అందిస్తామని అన్నారు. ఎస్సీ కార్పోరేషన్‌ల ఏర్పాటు మాదిగ, మాల ఇతర ఎస్సీ ఉపకులాలకు కొత్తగా 3 ఎస్సీ కార్పోరేషన్‌లు ఏర్పాటు చేసి ప్రతి యేడాది ఒక్కొక్క కార్పోరేషన్‌కు 50 కోట్ల రూపాయల నిదులను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అంబేద్కర్ అభయహస్తం పథకం క్రింద ఎస్సీ ఎస్టి కుటుంబాలకు 12 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తామని ఇందిరమ్మ పక్కా పథకం క్రింద ఇల్లు లేని ప్రతి ఎస్సీ, ఎస్టి కుటుంబానికి ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి ఆరు లక్షల రూపాయలు అందజేస్తామని ఐదేళ్లలో అర్హులైన ప్రతి ఒక్క ఎస్సీ ఎస్టీ కుటుంబానికి పథకం వర్తింపజేస్తామని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం గుంజుకున్న ఎస్సీ, ఎస్టీల అసైన్డ్ భూములను తిరిగి అసైన్‌లకే అన్ని హక్కులతో పునరుద్దరణ చేసి వారికి న్యాయం చేస్తామన్నారు. మహిళలకు ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయా ణంతో పాటు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు పదవ తరగతి పాసైతే పదివేల రూపాయలు, ఇంటర్‌పాసైతే పదిహేను వేల రూపాయలు, గ్రాడ్యుయేషన్ పూర్తి చేస్తే ఇరువై



ఐదువేల రూపాయలు పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తి చేస్తే లక్ష రూపాయల వరకు సహాయం చేస్తామని, ఎంఫిల్, పిహెచ్‌సి పూర్తి చేసిన ఎస్సీ, ఎస్టీ యువతకు ఐదు లక్షల రూపాయలు ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళాఅధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న, కొల రమేష్, జవ్వాజి హరీష్, పులి ఆంజనేయులు, పంజాల శ్రీనివాస్, కాడే శంకర్, మహేష్, భువన్, శ్రీనివాస్, రంగు గోపాల్, శేఖర్, రాములు, మల్లికార్జున్, కట్ల శంకర్,శ్రీనివాస్, లక్ష్మణ్, అజయ్, అజయ్, తదితరులు పాల్గోన్నారు.

# మట్టి గణపతిని పూజించాలి

**- పర్యావరణ పరీరక్షణకు కృషి చేయాలి**

**- ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

చొప్పదండి ప్రభాతవార్త:

గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అందరూ మట్టితోతయారు చేసిన గణపతినే పూజించాలని చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని కాట్నపల్లి గ్రామంలో ఆయన మట్టి వినాయక విగ్రహాలను పంపిణి చేసి మాట్లాడారు. యువత పర్యావరణ పరీరక్షణ కోసం శక్తివంచన లేకుండా కృషి చేయాలని అన్నారు. మట్టి విగ్రహా లతో కాకుండా రసాయానలతో చేసిన విగ్ర హాలను వాడడం వలన వాతవరణ పరిస్థితులు కలుషితం అవుతున్నాయనిఅన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లింగంపల్లి లావణ్య, ఎంపిటిసి కట్టెకోల తార లక్ష్మణ్ ,సింగిల్ విండో



చైర్మెన్ వెల్మ మల్లారెడ్డి, కొండగట్టు దేవస్థానం డైరెక్టర్ గన్ను శ్రీనివాస్ రెడ్డి, పలువురు ప్రజా ప్రతినిధులు గ్రామసులు పాల్గోన్నారు.

# ఋతుక్రమ సమస్యలపై అవగాహాన

రామడుగు ప్రభాతవార్త:



మండల పరిధిలోని కొక్కెరకుంట గ్రామంలో ఆదరణ సేవా సమితి రైజింగ్ సన్ యూత్ క్లబ్ సంయుక్త ఆద్వర్యంలో మహిలలకు రుతుక్రమ సమస్యలపై అవగాహాన కల్పించి ఉచిత సానిటరి నాప్కిన్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆదరణ సేవా సమితి అధ్యక్షురాలు కర్రె పావని మాట్లాడుతూ మహిళలు ముఖ్యంగా రుతక్రమ సమయంలో తీసుకోవల్సి న తగు జాగ్రత్తలను ఆరోగ్య సూచనలను వివరించారు. చిన్న వయసులో గర్బసంచులను కోల్పోయి మహిళలు పడుతున్న ఇబ్బందులను గురించి ఆరోగ్యం పట్ల తీసుకోవల్సి న సూచనలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉమ్మెంతుల అభిషేక్ రెడ్డి, జిల్లా యువజన అవార్డు గ్రహిత గజ్జెల అశోక్, జేరిపోతుల నర్స య్య, చిలుముల రమేష్, ఆదరణ సేవా సమితి సంస్థ సభ్యులు లావణ్య, అనిత, అంగన్‌వాడి టీచర్లు గజ్జెల అంజలి, బత్తిని కనకలక్ష్మి, ఆశా వర్కర్లు, యువజన సంఘం సభ్యులు జేరిపోతుల మహేష్, గజ్జెల నవీన్, అజయ్, వెంకటేష్, మహిళలు తదితరులు పాల్గోన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ

రామడుగు ప్రభాతవార్త:



మండలంలోని గోపాల్‌రావుపేట గ్రామంలో గౌడ సంఘం అద్వర్యంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ విగ్రహాన్ని శనివారం చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గీత కార్మికుల అభివృద్ధి కోసం నీరా పాలసీని తీసుకొచ్చిందని అన్నారు. గత ప్రభుత్వాల హయంలో తాటి, ఈతచెట్ల శిస్తును వసూలు చేసేవారని తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు తర్వాత ఆ శిస్తును ముఖ్యమంత్రి కెసిఆర్ రద్దు చేశారనిఅన్నారు. గీత కార్మికుల కోరిక మేరకు గొల్కోండ కోటను ఏలిన సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ప్రతిఏటా ప్రభుత్వం తరుపున అధికారికంగా నిర్వహిస్తున్నామని ప్రమాదవశాత్తు మృతిచెందిన గీత కార్మికులను ఐదు లక్షల బీమా గాయపడిన వాళ్లకు మూడు లక్షల ప్రమాదబీమా అందజేస్తున్నామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో హరితహారం కార్యక్రమం ద్వారా తాటి ఈత వనాలను పెంచి, గిరిక తాటి చెట్లను ఉచితంగా అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గోన్నారు.

# గొల్ల కురుమల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

రామడుగు ప్రభాతవార్త:

తెలంగాణ ప్రభుత్వం గొల్ల కురుమల ఆర్థిక అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తుందని మండల ఎంపిపి కలిగేటి కవిత లక్ష్మణ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని కోరుటపల్లి గ్రామంలో రెండవ విడత గొర్రెల పంపిణి కార్యక్రమంలో భాగంగా ఆరుగురు లబ్దిదారులకు గొర్రెలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి కలిగేటి కవిత లక్ష్మణ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణలో ఉన్న అన్ని కుల మతాల వారిని ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో దేశంలో ఎక్కడ లేని విధంగా అద్భుతమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. ఇందులో భాగంగా గొల్ల కుర్మ యాదవ కులాల వారి ఆర్థిక అభివృద్ధి కోసం గొర్రెల పంపిణి కార్యక్రమం ప్రవేశపెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో రామడుగు పశువైద్య అధికారి డా.అనిల్ కుమార్, ప్రాథమిక గొర్రెల పెంపకందారుల సహాకార సంఘం మాజీ అద్యక్షులు మేకల లక్ష్మణ్ లబ్దిదారులు పాల్గోన్నారు.



# చొప్పదండి వార్త

## మంగళపల్లిలో పోషణమాసం

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని మంగళపల్లి గ్రామంలో ఐసిడిఎస్ ఆద్వర్యంలో పోషణమాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చిలుక రవీందర్ సర్పంచ్ వెల్మ నాగిరెడ్డి, ఎంపిటిసి వెల్మ విజయలక్ష్మి శ్రీనివాస్ రెడ్డి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రమాదేవి, ఉపసర్పంచ్‌లు పెద్దెల్లి సురేష్, కార్యదర్శి శేఖర్, గడ్డం మోహన్ రెడ్డి, పెద్దెల్లి విజయ, ఏనుగు ప్రతాప రెడ్డి, అంగన్‌వాడి ఉపాధ్యాయులు, సిహెచ్ సరోజన, ఆర్ క్రిష్ణవేని పలువురు ఆశవర్కర్లు పాల్గోన్నారు. ఈ సందర్భంగా పౌష్టికాహారం గురించి గర్బిణీ స్త్రీలకు వివరించారు.

## అంగన్‌వాడి సేవలను వినియోగించుకోవాలి

**- మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ**

చొప్పదండి ప్రభాతవార్త:



అంగన్‌వాడి సేవలను అర్హులైన వారు తప్పకుండా వినియోగించుకోవాలని మున్సి పల్ చైర్‌పర్స న్ గుర్రం నీరజ అన్నారు. ఈ మేరకు పట్టణంలోని హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న 7,9 అంగన్‌వాడి కేంద్రాలలో నిర్వహించిన పోషణమాసం సందర్భంగా వారు పాల్గోని మాట్లాడారు. గర్బవతులు పిల్లలు పౌష్టికాహారాన్ని తీసుకుంటేనే ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. పోషకాహార పద్దార్థలు తీసుకోవడం వలన ఎదుగుదల అనేది ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ వైస్‌చైర్‌పర్స న్ ఇప్పనపల్లి విజయలక్ష్మి, వార్డు కౌన్సి లర్లు నలుమాచు జ్యోతి రామకృష్ణ, దండె జమున క్రిష్ణ, అంగన్‌వాడి ఉపాధ్యాయులు, దండె మల్లిశ్వరి, పిట్టల కొమల, స్వరూప, సరోజన, పలువురు మహిళలు పాల్గోన్నారు.

## రైతు రుణమాఫీ పై సమీక్ష సమావేశం

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని రైతు వేదికలో రైతు రుణమాఫీపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి చిలుక రవీందర్ మున్సి పల్ చైర్‌పర్స న్ గుర్రం నీరజ రైతు రుణాల మాఫీపై అవగాహాన కల్పించారు. ఈ మేరకు మండల పరిధిలోని ఆర్నకొండ, రుక్మాపూర్, గుమ్లాపూర్, వెదురుగట్ట రైతు వేదికలలో రుణమాఫీ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 11 డిసెంబర్ 2018 వరకు లక్ష రూపాయలు రుణమాఫీకి అర్హులని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మున్సి పల్ కౌన్సి ల్ చైర్మెన్ వద్లూరి గంగరాజు, సింగిల్ విండో చైర్మెన్‌వెల్మ మల్లారెడ్డి, అన్ని బ్యాంకుల మేనేజర్లు మండల వ్యవసాయాదికారి వంశీకృష్ణ, ఎఇఒ రమ్యజ్యోత్స్న, తదితరులు పాల్గోన్నారు.

# హత్య కేసులో ఎ2 నిందితుడు అరెస్ట్

వేములవాడ, ప్రభాతవార్త.

చందుర్తి మండలం మల్యాల గ్రామంలో అక్రమ సంబంధం విషయంలో హత్యకు తెర తీసిన ఘటనలో ఎ2 నిందితుడిని శనివారం పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. వేములవాడ పట్టణంలోని సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయంలో శనివారం డీఎస్పీ నాగేంద్ర చారి, చందుర్తి సిఐ మీడియా సమావేశం నిర్వహించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొండూరి మల్లేష్ అనే వ్యక్తి భార్య అక్రమ సంబంధం పెట్టుకుందని, దుబాయ్ నుంచి వచ్చి హత్య చేసిన ఘటనలో సహకరించిన ఎ2 కొండూరి లక్ష్మణ్‌ను మూడపల్లి వద్ద పట్టుకున్నామని అన్నారు. ఎ1 నిందితుడు కొండూర్ మల్లేష్ తన అన్న కొడుకు అయిన లక్ష్మణ్ సహకారంతోనే ఈ హత్య చేశాడని అన్నారు. లక్ష్మణ్ ఇచ్చిన సమాచారం ప్రకారం మల్లేష్ హత్య చేశాడని తెలిపారు. చట్టాలను చేతిలోకి తీసుకొని నేరాలు చేయకుండా కౌన్సెలింగ్ ద్వారా వివాదాలను పరిష్కరించుకోవాలని అన్నారు. నేరాలు చేసి విదేశాలు వెళ్తే చట్టాల నుంచి తప్పించుకోవచ్చని అనుకోవడం పొరపాటని అన్నారు. ఎక్స్ట్రాడిషన్ ట్రీటీస్ అప్పగింతల ఒప్పందంచట్టం ప్రకారం నిందితుడు ఏ దేశంలో ఉన్న పట్టుకొని రిమాండ్ చేస్తామని అన్నారు. త్వరలోనే దుబాయి వెళ్లి నిందితున్ని పట్టుకొస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చందుర్తి సిఐ కిరణ్ కుమార్ పాల్గొన్నారు.




# ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులను భర్తీ చేయాలి

చందుర్తి, ప్రభాతవార్త.




ప్రాథమిక పాఠశాలలో ఖాళీగా ఉన్న పది వేల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల పోస్టులను బదిలీలలో భర్తీ చేయాలని ఎస్‌జిటియు జిల్లా అధ్యక్షులు రమణారెడ్డి అన్నారు. మధ్యాహ్న భోజన విరామ సమయంలో శనివారం నల్లబ్యాడ్జీలు ధరించి, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల యూనియన్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల సెకండరీ గ్రేడ్ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రమణారెడ్డి మాట్లాడుతూ సెకండరీ గ్రేడ్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు పాఠశాలల్లో ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఒక ప్రధానోపాధ్యాయులు, అలాగే ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని బోధనేతల అంశాలను బోధించేందుకు ఒక టీచర్ (పిఈటి)ని కేటాయించాలని, అలాగే అసెంబ్లీ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా పది వేల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులను పోస్టులను ఈ బదిలీలలోనే పదోన్నతులతో నింపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చందుర్తి మండల ప్రధానోపాధ్యాయులు బోయినపల్లి తిరుపతి, విక్కుర్తి లక్ష్మీనారాయణ, ఎర్రకిషన్, శ్రీనివాస్ రెడ్డి, ముల్కల శ్రీనివాస్, శ్రీనివాస చారి, కంటె మల్లయ్య, రమేష్, ముఖేష్, సంజీవ్, చంద్రకళ, రవి, మమత, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్‌లో మహిళా, బిసి బిల్లును ప్రవేశ పెట్టాలి

**మీడియా సమావేశంలో బిఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మి నర్సింహ రావు**

వేములవాడ, ప్రభాతవార్త.

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఈ పార్లమెంట్ సెషన్‌లో మహిళా బిల్లు, బిసి బిల్లును ప్రవేశ పెట్టి ఆమోదించాలని వేములవాడ బిఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మినరసింహా రావు డిమాండ్ చేశారు. వేములవాడ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ పార్టీ మహిళా బిల్లు కోసం పోరాటం చేస్తున్న ఇప్పటి వరకు బిల్లును ఆమోదించకపోవడం సిగ్గు చేటుగా ఉందని అన్నారు. మహిళల సంక్షేమాన్ని, అభ్యున్నతికి బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న కృషి, పోరాటం వెలకట్టలేనిదన్నారు. సిఎం కెసిఆర్ నేతృత్వంలో రాష్ట్రంలో మహిళల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు చేపడుతున్నామని తెలిపారు.



ప్రస్తుతం పార్లమెంట్‌లో జరిగే సమావేశాల్లోనైనాబ బిల్లులను ప్రవేశ పెట్టకపోతే మహిళలపై బిజెపికి చిత్తశుద్ధి లేనట్లే అన్నారు. మహిళలకు బిఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ అండగా ఉంటుందని, పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశ పెట్టే వరకు పోరాటం ఆగదన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పి చైర్మన్ అరుణ, మాజీ జడ్పి వైస్ చైర్ పర్సన్ తీగల రవీందర్ గౌడ్, మున్సిపల్ కౌన్సెలర్లు గూడూరి లక్ష్మి మధు, ఇప్పపూల అజయ్, నిమ్మశెట్టి విజయ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గడ్డం తిరుపతి రెడ్డికి ఘన నివాళులు

చందుర్తి, ప్రభాతవార్త.

ప్రముఖ స్వతంత్ర సమర యోధులు, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు గడ్డం తిరుపతి రెడ్డికి సిఐటియు ఆధ్వర్యంలో శనివారం ఘన నివాళి అర్పించారు. చందుర్తి మండలం బంపల్లి గ్రామంలో గడ్డం తిరుపతి రెడ్డి స్మారక స్థూపం వద్ద పూలమాలలు వేసి నివాళి అర్పించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను పురస్కరించుకొని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో నివాళి అర్పించారు. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు చిలుక బాబు, నాయకులు మల్యాల నర్సయ్య, కుమ్మరి చిరంజీవి, రాములు తదితరులు పాల్గొన్నారు.



## మండల ఫోటోగ్రఫీ వీడియో గ్రాఫర్ల అధ్యక్షుడు నగేష్ బాబు



**కథలాపూర్/శ్రీరాంపూర్,ప్రభాతవార్త :** మండల కేంద్రంలో శనివారం జరిగిన ఎన్నికలలో ఫోటో గ్రఫీ వీడియో అధ్యక్షుడు ఎనగందుల వెంకటేష్ బాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా ఎండి రహీం,కోశాధికారి పెండెం శ్రీనివాసులను ఎన్నుకున్నట్లు ఫోటో గ్రఫీ వీడియో గ్రాఫర్ల అసోసియేషన్ సభ్యులు తెలిపారు. వీరు ఎన్నికను ఫోటో గ్రఫీ వీడియో గ్రాఫర్ల జిల్లా అధ్యక్షులు రెడ్డి భాస్కర్,శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగినట్లు సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షులకు మండల సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

వేములవాడ వార్త

## రాజన్న 18 రోజుల నుంచి ఆదాయం కోటి 66లక్షల 95వేలు

వేములవాడ, ప్రభాతవార్త.



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి 18 రోజుల నుంచి ఆదాయం ఒక కోటి 66లక్షల 95వేల 74 రూపాయల నగదు, 330.5 మిల్లీ గ్రాముల బంగారం, 13 కిలోల 100 గ్రాముల వెండి సమకూరిందని ఆలయ ఈవో క్రిష్ణ ప్రసాద్ తెలిపారు. శనివారం నిర్వహించిన హుండీ కౌంటింగ్‌లో కరీంనగర్ ఎసి చంద్రశేఖర్, వేములవాడ రాజన్న ఆలయ ఉద్యోగులతోపాటు పలు స్వచ్ఛంద సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ యోజన పథకంతో కుల వృత్తులకు చేయూత

వేములవాడ, ప్రభాతవార్త.



నరేంద్ర మోడీ తెస్తున్న విశ్వ కర్మ యోజన పథకంతో చేయి కులవృత్తుల వారికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందని బిజెపి ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు వెంకటేష్ అన్నారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి శనివారం పూలమాల వేసి, నరేంద్ర మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వ కర్మ యోజన పథకంతో భారత దేశ ఆర్థిక వ్యవస్థ, వ్యవసాయం, చేతి వృత్తులు, కుల వృత్తుల వారికి నైపుణ్య శిక్షణతోపాటు ఉచిత ఆర్థిక సహాయాన్ని అందించనుందని అన్నారు. 75 ఏళ్ల స్వాతంత్ర భారత్‌లో గత పాలకులు కుల, చేతి వృత్తుల వారిని విస్మరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు సంతోష్ బాబు, నాయకులు ముప్పిడి శ్రీనివాస్, అన్నారం శ్రీనివాస్ తదితరులున్నారు.

## స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ్) -స్వచ్ఛతా హి సేవ

**జూలపల్లి,ప్రభాతవార్త :** స్వచ్ఛ భారత్ మిషన్ 15 సెప్టెంబర్ నుండి 2 అక్టోబర్ వరకు వార్షిక స్వచ్ఛతా హి సేవ పక్షం రోజులు నిర్వహించుట గురించి,శనివారం రోజున జూలపల్లి మండల కేంద్రంలో పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి వేణుగోపాల్‌రావు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిఓ కిరణ్,మండల వైద్య అధికారి సంపత్‌రెడ్డి,ఐకెపి ఏపిఎం పొగుల సుధాకర్,ఐసిడిఎస్ సూపర్ వైజర్ తోట లక్ష్మీ,బాలరాజ్‌పల్లి సర్పంచ్ కుంటూరి రాజయ్య,కాచాపూర్ సర్పంచ్ బంటు ఎల్లయ్య, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మానవహారం,ర్యాలీ తీయటం జరిగింది.






# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద అంగన్‌వాడీ ఉద్యోగుల ధర్నా

మంథని - ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప_ంగా అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యల సాధన కోసం చేస్తున్న సమ్మెలో భాగంగా శనివారం అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్,సిఐటియు ఆధ్వర్యంలో శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 5రోజుల నుండి అంగన్‌వాడీ ఉద్యోగులు సమ్మె చేస్తున్నను ప్రభుత ్వం పట్టించుకోవటం లేదని అందుకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల వద్ద ధర్నాలు చేయాలని నిర్ణయించినట్లు వారు తెలిపారు. అంగన్‌వాడీ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అదేవిధంగా కనీస వేతనం రూ.26వేలుగా నిర్ణయించాలని, పెన్షన్ సౌకర ్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే శ్రీదర్‌బాబు వ్యక్తి గత సహాయకుడు



ఆకుల చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ నాయకులు జ్యోతి, వనజారాణి, శోభ, హరిత, సులోచన, కృష్ణకుమారి, స్వరూప, సిఐటియు నాయకుల బూడిద గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎరుకల ఏకలవ్య సంఘం పై ఆరోపణలు చేస్తే సహించేది లేదు

మంథని - ప్రభాతవార్త

మంథని ఎరుకల ఏకలవ్య సంఘంపైన నిరాదారమైన ఆరోపణలు చేస్తే సహించేది లేదని ఎరుకల ఏకలవ్య సంఘం జిల్లా అధ్యక్షుడు కుర్ర లింగయ్య పేర్కొన్నారు. శనివారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏరా ్టు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంథని ఎరుకల ఏకలవ్య సంఘం 1999లో స్థాపించామని దీనిలో మంథని, కమాన్‌పూర్, ముత్తారం, మల్హర్, కాటారం మండలాలకు చెందిన 405మంది సభ్యులు ఉన్నారని ఆయన తెలిపారు. సంఘం అభివృద్ది కోసం మంథని మున్సి పాలిటి పరిధిలోని సర్వేనంబర్ 314లో ప్రభుత ్వం భూమి కేటాయించిందని భూమి కేటాయించిన సమయంలో రోడ్డుకు చాలా కిందికి ఉండగా సంఘం సభ్యులు స్వంత ఖర్చులతో మట్టిమొరం పోయించామన్నారు. సంఘం సభ్యులు ఇక్కడ ఇల్లు నిర్మించుకోవటంతో పాటు జీవనాధారమైన పందుల షెడ్లు ఏర్పాటు చేసుకుని జీవనోపాధి పొందటం జరుగుతుందన్నారు. సంఘం అభివృద్దికోసం ప్రతి 2నెలలకు ఒకసారి సభ్యులు సమావేశం నిర్వహించుకుని అభివృద్ది కోసం చరి ్చంచుకోవటం జరుగుతుందన్నారు. అలాంటి సంఘంపైన రామగిరి



మండలం జల్లారం గ్రామ సర్పంచ్ జగన్నాథుల హరీష్ అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. వారిని మా సంఘంలోకి చేర్చుకోవటం లేదని తమపైన తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడని అతని ఆరోపణల్లో ఏలాంటి వాస్తవాలు లేవన్నారు. మా సంఘంలో ఏలాంటి సభ్యత్వం లేకుండ మాపైన ఆరోపణలుచేయటం సరికాదన్నారు. సమస్య ఏదైన ఉంటే కులపెద్దల వద్ద పరిష్కరించుకోవాలన్నారు. ఈ సమావేశంలో వివిధ మండలాల అధ్యక్షులు సారయ్య,రాజయ్య, రాజేషం, సాయిలు,సమ్మయ్య, రాకేష్, జగన్నాథుల సది తదితరులు పాల్గొన్నారు.

# ఓదెలలో మట్టి వినాయకుల విగ్రహాలను అందజేసిన ఎస్ఐ శ్రీధర్

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండల కేంద్రంలోని హనుమాన్ మందిరం ఆలయం వద్ద సదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు మెరుగు భీష్మాచారి ఆధ్వర్యంలో శనివారం మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పోత్కపల్లి ఎస్ఐ శ్రీధర్ పాల్గొని మట్టి వినాయకులను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీధర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా, ప్లాస్టిక్ కవర్లు, గ్లాసుల నివారణ, మట్టి వినాయకుల వాడుదాం. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు మానుదాం అనే నినాదంతో ప్రజలను చైతన్యవంతం చేస్తూ, ఉచిత మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండ్ర వేణు, ఎస్ఎంఎస్ చైర్మన్ డాక్టర్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, క్యాతం



రాజేంద్ర ప్రసాద్, భువనగిరి రాజు, క్యాతం మల్లేశం, గ్రామస్తులు మెరుగు తిరుమల, రాజేశ్వరి, చంద్రకళ, క్యాతం లావణ్య, క్యాతం భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

# వినాయక మండపాలపై విపరీత ఆంక్షలు మానుకోవాలి

## జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు బింగి వేణు

మల్యాల, ప్రభాత వార్త:

వినాయక చవితి సందర్భంగా మండపాల ఏర్పాట్లలో ప్రభుత్వం పోలీసులతో ఆంక్షలు విధించడం సరైంది కాదని జగిత్యాల జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు బింగి వేణు అన్నారు. ఏడాదికి ఒకసారి వచ్చే వినాయక చవితికి చిన్న పెద్ద తేడా లేకుండా ఎంతో సంబరంగా నిర్వహించే ఉత్సవాలపై ప్రభుత్వం మండపాల వద్ద విద్యుత్, డిజెల నిర్వహణ పై ఆంక్షలు విధించడం సరికాదని అన్నారు. హిందువుల పండగకి అడుగడుగున ఆంక్షలు జారీ చేయడం హిందూ మనోభావాలను దెబ్బతియడమేనని, ప్రతి వినాయక మండపం వద్ద మైకులు పెట్టవద్దని, తొమ్మిది రోజుల తర్వాత జరిగే నిమజ్జనోత్సవంలో డిజెలు వాడవద్దు అంటూ నిరాహాములకు హెచ్చరికలతో పాటు బైండోవర్లు జరిపించి భ ్యబ్రాంతులకు చేయడం హిందువుల మనోభావాలను దెబ్బ తియడమేనని ఆయన . అధికారంలో ఉన్న మం‌త్రులు, ఎమ్మెల్యేలు పర్యటనలకు వస్తే పెద్ద పెద్ద డిజేలు పెట్టి సౌండ్ పొల్యూషన్ చేస్తే ఒకరి మీద కేసులు, చర్యలు తీసుకోరని, కానీ హిందువుల పండుగ మాత్రం ఆంక్షలు విధించడానికి మాత్రం రూల్స్ అడ్డం



వస్తాయని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం హిందువులకు అత్యంత పెద్ద పండుగ అయిన వినాయక చవితి పట్ల నిబంధనలను సడలించి చిన్న పెద్ద ప్రజలు ఆనందోత్స వాలతో ఉత్సవాలను జరుపుకునేందుకు నిషేదాజ్ఞలను సడలించాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జిగా గోశిక నర్సింగ్

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండల కేంద్రానికి చెందిన గోశిక నర్సింగ్ ను మాదిగ రాజకీయ పోరాట సమితి పెద్దపల్లి ఇంచార్జీగా నియమించిన నియామకపత్రాన్ని నర్సింగ్ కు అందజేశారు. అనంతరం గోశిక నర్సింగ్ మాట్లాడుతూ మాదిగ, మాదిగ ఉపకులాలు ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ది చెందటానికి కృషి చేస్తానని అదే విధంగా జిల్లా ఇంచార్జీగా నన్ను నియమించిన జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు బిఎస్ రమేష్ కుమార్ మాదిగ కు అలాగే నా నియామకానికి సహకరించిన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొక్కల వెంకటస్వామి మాదిగకు, మీడియా రాష్ట్ర కన్వీనర్ జేరిపోతుల విల్సన్



మాదిగకు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గద్దల కుమార్ మాదిగకు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దండంపెల్లి సైదులు మాదిగకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పోలీస్ కళ బృందం చే ప్రజలకు అవగాహన కల్పించిన సిఐ కె. జగదీష్

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పోత్కపల్లి గ్రామంలో పోలీస్ కళా బృందంతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సుల్తానాబాద్ సిఐ కె. జగదీష్ మాట్లాడుతూ.... రామగుండం సిపి రేమా రాజేశ్వరి ఆదేశాల మేరకు పోలీస్ కళబృందం చే ప్రజలకు అవగాహన కల్పించేందుకు నిర్వహించామని వారన్నారు. సుల్తానాబాద్ సిఐ కె. జగదీష్ ఆధ్వర్యంలో పోలీస్ కళాబృందం చేత ఉన్నత విద్య, ఆత్మహత్య, సాంఘిక దూరవారాలు అయినా గంజాయి, వాహన ప్రమాదాలు, సైబర్ క్రైమ్స్, రానున్న గణేష్ పండుగ ఇంకా ఎన్నికల పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో పోలీస్ సిబ్బంది, పోత్కపల్లి సర్పంచ్ ఆళ్ల రాజిరెడ్డి, గ్రామస్తులు, ఇతర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# 18 ఏళ్ళు నిండిన వారందరూ ఓటరు నమోదు చేసుకోవాలి

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలం రామన్నపేటలో శనివారం నూతన ఓటరు నమోదు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పి హైస్కూల్ విద్యార్థుల ఆధ్వర్యంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటర్‌నమోదు చేసుకోవాలని ప్రతిజ్ఞ చేయడంతో పాటుగా వివిధ వేషధారణలో సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రాజగోవింద్ రెడ్డి, సర్పంచ్ గడ్డం జలధ మల్లారెడ్డి, పాఠశాల విద్యా కమిటి చైర్మన్ కోరుట్ల రవీందర్, గ్రామపంచాయతీ కార్యదర్శి తో పాటు గ్రామయూత్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కరానికి కృషి చేయాలని ఎమ్మెల్యేకు వినతి

మల్యాల, ప్రభాత వార్త:

రాష్ట్రవ్యాప్తంగా సమ్మె నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించాలని కోరుతూ శనివారం మల్యాల, కొడిమ్యాల మండలంకు చెందిన అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ కి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం అంగన్‌వాడీ ఉద్యోగులు ఎమ్మెల్యే రవి శంకర్ ని కలిసి తమ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షురాలు రజిత, మండల నాయకులు శోభారాణి, సురేఖ, పుష్పలత పాల్గొన్నారు.



# నూతన మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గణేష్ కు సన్మానం

సైదాపూర్, ప్రభాత వార్త:

వెన్కెపల్లి - సైదాపూర్ మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో శనివారం మండల సర్పంచుల ఫోరం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైనా వెన్కెపల్లి సర్పంచ్ కొండ గణేష్ కు ఎంపిపిల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి, ఎంపిడివో పద్మావతి లు సన్మానం చేశారు. తహశీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో దూలం మంజులను, ఎస్ఐ ఆన్నును ఆరోగ్యం లను మర్యాదపూర్వకంగా కలువగా వారు సర్పంచ్ కొండ గణేష్ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు కొత్త రాజిరెడ్డి, గాజర్ల సదానందం, ఏనుగుల ఐలయ్య, ఆవునూరి పాపయ్య, బత్తుల కొమురయ్య, బొడిగ పద్మజ కొమురయ్య, కందుల విజయ నారాయణ రెడ్డి, అబ్బిడి పద్మ రవీందర్ రెడ్డి,



చింత లత కుమారస్వామి, మిడిదొడ్డి సరిత రమేష్, తొంట కాంతమ్మ, గుండేటి సునీత రాణి, జయకృష్ణ, పైడిమల్ల సుశీల తిరుపతి, అక్షయ శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పరుగులు

## బడుగు, బలహీన వర్గాలకు సంక్షేమం

## అందాలంటే బిజెపి అధికారంలోకి రావాలి

ముత్తారం, ప్రభాతవార్త.

ప్రధాని మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి దిశగా పరుగులు పెడుతుందని, ప్రపంచంలో అగ్రదేశాల సరసన భారత్‌ను నిలుపుతున్న ఘనత ప్రధాని మోదీదేనని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి అన్నారు. ప్రధాని మోడీ చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులయ్యే ఎంతో మంది బిజెపిలో చేరుతున్నారని ఆయన తెలిపారు. ముత్తారం మండలం ఖమ్మంపల్లి పంచాయతీ పరిధి సందెర్లపెల్లి గ్రామంలో మహిళా నాయకురాలు కర్రె శ్రీవాణి ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన పలువురు బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి చంద్రుపట్ల సునీల్ రెడ్డి పార్టీ కండువాల కప్పి పార్టీలోకి ఆహ్వానించి, మాట్లాడారు. కేంద్రంలోని మోడీ సర్కారు అందిస్తున్న పథకాల నిధులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లిస్తూ వారి పథకాలుగా చెప్పుకుంటున్నారని అన్నారు. సిఎం కెసిఆర్ పాలనలో తెలంగాణ ప్రజలు అరిగోస పడుతున్నారని అన్నారు. గతంలో ఉన్న కాంగ్రెస్ కూడా చేసిందేమీ లేదని అన్నారు. ఇక మంథని నియోజక వర్గంలో అటు ప్రస్తుత ఎమ్మెల్యే, గత నాలుగు సార్లుగా ఎమ్మెల్యేగా ఉన్న శ్రీధర్‌బాబు, ఒకసారి ఎమ్మెల్యేగా,



మరోసారి జడ్పి చైర్మన్ ఉన్న పుట్ట మధూకర్ చేసిందేమీ లేదని, వారి పాలనలో మంథని నియోజక వర్గ ప్రజలు కూడా విసుగు చెందారని అన్నారు. మంథని నియోజకవర్గం అభివృద్ధి చెందాలన్న, బడుగు, బలహీన వర్గాలకు సంక్షేమం అందాలన్న తెలంగాణలో కూడా బిజెపి అధికారంలోకి రావాలని అన్నారు. ఈ సారి మంథని నుంచి తనకు అవకాశం కల్పించాలనికోరారు. కార్యక్రమంలో బిజెపి ముత్తారం మండల ఇన్‌చార్జి, జిల్లా అధికార ప్రతినిధి పోతరవేణి క్రాంతి కుమార్, సీనియర్ నాయకులు పెయ్యాల కుమార్, అల్లం తిరుపతి, ఈసంపల్లి శ్రీనివాస్, కోరబోయిన మల్లికార్జున్, యువ నాయకులు కెక్కర్ల మహేష్, ఉప్పు వరుణ్, లక్ష్మి రాజం, సోషల్ మీడియా కన్వీనర్ తోట నాగరాజు తదితరులున్నారు.

# బహుజన సమాజ్ పార్టీతోనే బహుజనులకు న్యాయం

## బిఎస్‌పి పార్టీ నాయకులు అంబటి నరేష్

గోదావరిఖని, ప్రభాతవార్త.

బహుజన్ సమాజ్ పార్టీతోనే బహుజనులకు న్యాయం జరుగుతుందని బిఎస్‌పి పార్టీ నాయకులు అంబటి నరేష్ అన్నారు. శనివారం గోదావరిఖని సింగరేణి ఏరియా ఆసుపత్రి సిబ్బంది అంబటి నరేష్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి బిఎస్‌పి నాయకులు అంబటి నరేష్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిఎస్‌పి పార్టీ బహెన్ కుమారి మాయావతి సారథ్యంలో తెలంగాణ సిఎం అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ తన ఉన్నత ఉద్యోగం ఆరుగున్నర సంవత్సరాల కాలం ఉన్న తన ఐపిఎస్ పదవికి రాజీనామా చేసి, బిసి, ఎస్ి, ఎస్టీ, మైనారిటీ పేద ప్రజల నిరుపేద పిల్లలకు ఉన్నత చదువులు చదివించి, విదేశాల్లో సైతం పంపించిన ఘనత డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్, ఇప్పుడు తన ఉన్నత పదవీ ఉద్యోగాన్ని రాజీనామా చేసిన తెలంగాణ ప్రజలకు బహుజన్ సమాజ్ పార్టీ తరుపున బహుజన రాజ్యాధికారం సాధించడం కోసం నిమగ్నమై మన బతుకులు



మార్చడం కోసం శ్రమిస్తున్నార అన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు మారపల్లి రవికుమార్ పాల్గొని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సిఎం ఎందుకు కావాలి కరపత్రాలను అంబటి నరేష్ చేతుల మీదుగా సింగరేణి ఏరియా ఆసుపత్రి కార్మిక, సిబ్బంది అందజేశారు. కార్యక్రమంలో ఐద సంజీవ్ పటేల్, పాలకుర్తి మండల సభ్యులు, బిఎస్‌పి పార్టీలో జాయిన్ అయిన వారు శరత్, యోగి, సంపత్, ప్రణీత్, శంకర్, సుధాకర్, రాజయ్య, సంధ్య, రూప, లక్ష్మి, స్వరూప, జానకి, ధనలక్ష్మి, ఆదిలక్ష్మి, చంద్రకళ, మాధవి తదితరులున్నారు.

# భారత జాగృతి నాయకులు వెంకట్ ఆధ్వర్యంలో మట్టి గణపతివిగ్రహాల పంపిణీ

గోదావరిఖని, ప్రభాతవార్త.

భారత జాగృతి నాయకులు వెంకట్ ఆధ్వర్యంలో మట్టి గణపతులను వాడాలని, పర్యావరణాన్ని కాపాడాలని మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రారంభోత్సవానికి ముందు పర్యావరణాన్ని కాపాడాలని ప్రతిజ్ఞ చేయించారు. గోదావరిఖని మిలినియం క్వార్టర్స్‌లో ఈ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన అశోక్, పూజారి శ్రీనివాస్, ముదిగిరి మల్లేష్ మాట్లాడుతూ భారత జాగృతి పెద్దపల్లి జిల్లా అధికార ప్రతినిధి అందె సదానందం మాట్లాడుతూ పర్యావరణానికి హాని కలిగేలా ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌ను నిషేధించి, మట్టి గణపతిని వాడాలని వారు సూచించారు. ఈ సందర్భంగా అందరూ కలిసి ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారత జాగృతి జిల్లా నాయకులు బొగ్గుల సాయి కృష్ణ, జిల్లా నాయకులు ప్రతాప్, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అసిస్టెంట్ పిట్ సెక్రటరీ దాసరి శ్రీనివాస్, చంద్రయ్య, భారతి



జాగృతి యువ నాయకులు హరికాంత్ రెడ్డి, లక్ష్మణ్, సుధాకర్ రెడ్డి, మనీ, సాయి, విక్రం, పార్థు, రాఘవ రెడ్డి, సర్వయ్య, రామానుజం, సతీష్, రాజు, రామ్మూర్తి, శ్రీను, ఉపేందర్, అశోక్, రమేష్, విక్రాంత్, రాజ్‌కుమార్, సంతోష్, మధుసూదన్, నాగరాజు, ప్రవీణ్ తదితరులున్నారు.

ధర్మపురి వార్త

# హైదరాబాద్ లో జరిగే కాంగ్రెస్ విజయభేరిని విజయవంతం చేయండి

వీణవంక, ప్రభాత వార్త:

నేడు హైదరాబాద్ లోని తుక్కుగూడలో జరిగే కాంగ్రెస్ విజయభేరి సభకు కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ హాజరవుతున్నందున మండలంలోని నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో సభను విజయవంతం చేయాలని శనివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతల శ్యామ్ సుందర్ రెడ్డి కోరారు.

# తెలంగాణ సమైక్యత దినోత్సవ వేడుకలను విజయవంతం చేయండి

ముత్తారం, ప్రభాతవార్త.



తెలంగాణ సమైక్యత దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి ఒక ప్రకటనలో పిలువునిచ్చారు. బిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు, సిఎం కెసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కెటిఆర్ సూచనల మేరకు మంథని నియోజకవర్గ ఇన్‌ఛార్జి, పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ ఆదేశాలతో నేడు ఉదయం 8గంటలకు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లోని పార్టీ కార్యాలయాల్లో జాతీయ పతాక ఆవిష్కరణ చేపట్టాలని ఆయన తెలిపారు. కార్యక్రమానికి బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు, మండలంలోని వివిధ హోదాల్లో ఉన్న యువత, మహిళ, బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, గ్రామ, మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, ఎంపిపి, జడ్పిటిసి, సర్పంచ్‌లు, రైతు బంధు సమితి అధ్యక్షులు, ఫాక్స్, ఎఎంసి చైర్మన్లు, వైస్ ఎంపిపిలు, ఎంపిటిసిలు, మార్కెట్ కమిటీ, సింగల్ విండో డైరెక్టర్లు, కో ఆప్షన్ సభ్యులు, రైతు బంధు సభ్యులు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన ఆ ప్రకటనలో పిలువునిచ్చారు.

# లక్కారం గ్రామ గౌడ సంఘం అధ్యక్షునిగా తాళ్లపల్లి తిరుపతి గౌడ్

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం లక్కారం గ్రామ గౌడ సంఘం అధ్యక్షునిగా తాళ్లపల్లి తిరుపతి గౌడ్ ఎన్నికయ్యారు. శనివారం గ్రామంలో గౌడ సంఘం సమా వేశం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. అధ్యక్షునిగా తాళ్లపల్లి తిరుపతి గౌడ్, ఉపాధ్యక్షునిగా పంజాల సాయిలు గౌడ్‌లను ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన వారికి శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా తాళ్లపల్లి తిరుపతి గౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్తుల సంక్షేమం కోసం తన సాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ

గంభీరావుపేట, ప్రభాతవార్త:

పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులనే పూజించాలని ఉపాధ్యాయ, అధ్యాపక బృందం పిలువునిచ్చారు. వినాయక చవితి పర్వదినం పురస్కరించుకుని గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీ క్యాంపస్ ప్రాంగణంలో పాఠశాల, కళాశాల విద్యార్థులకు మట్టి వినాయకులను పంపిణీ చేశారు. దాదాపు వెయ్యి మట్టి వినాయక ప్రతిమలను విద్యార్థులకు అందచేశారు. పాఠశాల ఉపాధ్యాయ, కళాశాల అధ్యాపక బృందంతో పాటు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# పర్యావరణ హితమైన మట్టి గణపతి విగ్రహాలను పూజించాలి

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పర్యావరణ హితమైన మట్టి గణపతి విగ్రహాలను పూజించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్‌లు జె.అరుణశ్రీ, శ్యాం ప్రసాద్ లాల్‌తో కలిసి మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మన దేశంలో అనేక మతాలు ఉన్నప్పటికీ ప్రతీ ఒక్కరి సంప్రదాయం ఇతరులకు సహాయం చేయడం, పర్యావరణ పరిరక్షణ గురించి చెబతామని అన్నారు. మన దేశంలో ప్రతీ వర్గాలకు చెందిన వారందరూ కలిసి అన్ని పండుగలు ఘనంగా జరుపుకుంటారని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల పర్యావరణం కలుషితం అవుతుందని, దీని నివారణ కోసం ప్రతీ ఒక్కరూ మట్టి వినాయకులను పూజించాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ మాట్లాడుతూ హైందవ సంప్రదాయం పర్యావరణాన్ని ప్రేమిస్తుందని, ఆ పర్యావరణ సంరక్షణ దిశగా మనమంతా మట్టి గణపతులను పూజించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి అభివృద్ధి అధికారి రంగారెడ్డి, ఈడి ఎస్సీ కార్పొరేషన్ మధుసూదన శర్మ, డిఎం సివిల్ సప్లై ఎడి మైన్స్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఎఈ శ్రీనివాస్, తహాశీల్దార్ రాజ్‌కుమార్, కలెక్టరేట్ సూపరింటెండెంట్‌లు ప్రకాష్, పద్మావతి, కలెక్టరేట్ సిబ్బంది, ఆర్‌పిలు, కలెక్టరేట్ సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# సీనియర్ సిటిజన్‌ల భద్రత, సహాయం కోసం వాలంటీర్ కమిటీలు

**- రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీ**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో సీనియర్ సిటిజన్‌ల భద్రత, సహాయం కోసం వాలంటీర్ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీ తెలిపారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ల పరిధిలోని పోలీస్ స్టేషన్లలో సీనియర్ సిటిజన్లకు అర్ధవంతమైన, సమర్ధవంతమైన రక్షణను అందించడానికి, వారికి భద్రత కల్పించడానికి వాలంటీర్ టీమ్, పోలీస్ సీనియర్ సిటిజన్‌లలో ఉన్న అభద్రత భావాన్ని తొలగించడం ద్వారా వారిలో విశ్వాసాన్ని నింపుతారని, వైద్య సహాయంతో సహా అత్యవసేవలను పొందేలా సీనియర్ సిటిజ్‌లకు అండగా ఉంటారని తెలిపారు. కమీషనరేట్ పరిధిలో మొత్తం 40 వాలంటీర్ కమిటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వృద్ధులను మానసికంగా, శారీరకంగా వేధించే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా సిపి హెచ్చరించారు.

# 6వ రోజు సాగిన కొనసాగిన అంగన్‌వాడీల సమ్మె

**- న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలి - జెఏసి రాష్ట్ర అధ్యక్షురాలు సాయిశ్వరి**




**మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :** మెట్‌పల్లి పట్టణంలో 6వ రోజు కొనసాగుతున్న అంగన్‌వాడీల నిరవధిక సమ్మె శనివారం మరింత ఉధృతంగా కొనసాగింది. రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం నుండి అంగన్‌వాడీవర్కర్లు సమ్మె ప్రారంభించారు. తమ ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26వేలుగా పెంచాలని, సుప్రీం కోర్టు తీరు ప్రకారం గ్రాట్యుటీ, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, పెన్షన్ అమౌంట్ పెంచాలని అంగన్‌వాడీలు డిమాండ్ చేస్తున్నారు. ఈమేరకు జెఏసి రాష్ట్ర అధ్యక్షురాలు సాయిశ్వరి మాట్లాడుతూసమ్మె నేపథ్యంలో అంగన్‌వాడీ కేంద్రాలకు తాళాలువేయగా ప్రభుత్వం సర్పంచ్‌లు, ఇతర అధికారుల ద్వారా అంగన్‌వాడీసెంటర్ల తాళాలు పగులగొట్టించింది. ఇదేంటని ప్రజాప్రతినిధులను ప్రశ్నిస్తే మీరేం చేసుకుంటారో చేసుకోండని అనడం గమనర్హమని దీనిపై అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ జెఏసి మండిపడ్డట్లు తెలిపారు. ట్రెడ్ యూనియన్ ప్రకారం సమ్మె గురించి 14రోజు ముందే ప్రభుత్వానికి నోటీసులు ఇచ్చామని అయినా తమ సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి పెట్టలేదని సమస్యల పరిష్కారంకు పిలవకపోగా బెదిరింపులకు గురి చేస్తున్నారాని ఇది అత్యంత అప్రజాస్వామికమని అగ్రహం వ్యక్తం చేశారు. ఆగష్టు 18న మంత్రి సత్యవతి రాథోడ్ అంగన్‌వాడీలతో సమావేశం నిర్వహించి ఆరోజు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని లేని పక్షంలో తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు బాగ్యలక్ష్మి, పద్మ, సుమలత, టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

# సిఎం నోట... హామీ ఇప్పిస్తా

**- హుజురాబాద్ అభివృద్ధిపై సినిమా చూపిస్తా.. విప్, ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి**

**- జర్నలిస్టుల నివేశ స్థలాల పంపిణీ**



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధిపై వెయ్యి కోట్ల రూపాయల తక్షణ నిధుల కేటాయింపుపై ముఖ్యమంత్రి సిఎం కేసిఆర్ నోట హామీ ఇప్పిస్తా.. హుజురాబాద్ అభివృద్ధిపై ప్రతిపక్ష పార్టీ నేతలకు సినిమా చూపిస్తానని, ముందున్నది ముసుర్ల పండుగ అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. శనివారం హుజురాబాద్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి పాల్గొనగా, ఆర్డివో రాజు అధ్యక్షతన హుజురాబాద్ మండలంలోని ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా 80మంది విలేకరులకు నివేశ స్థలాల పట్టాలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా హుజురాబాద్‌లోని సీనియర్ విలేకరులు మాట్లాడుతూ 20 ఏళ్ల నాటి చిరకాల కళ నేరవేరిందని, నివేశ ప్లాట్ల కోసం విలేకరులు పడ్డ కష్టాలను వివరించారు. ప్రభుత్వ విప్‌గా బాధ్యతలు స్వీకరించి హుజురాబాద్ నియోజకవర్గంలో అడుగు పెట్టిన తర్వాత హుజురాబాద్, జమ్మికుంట, కమలాపూర్ మండలాల పరిధిలో పాత్రికేయులు నివేశ స్థలాలు కేటాయించండి అంటూ రిలే నిరహారదీక్షలు చేపట్టడం తన మనస్సును కలిచివేసిందన్నారు. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆశీస్సులతో మంత్రి గంగుల కమలాకర్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్‌ల ఆశీస్సులతో హుజురాబాద్ నియోజకవర్గంలోని ఐదు మండలాలలో పనిచేస్తున్న విలేకరులందరికి ఈ రోజుతో నివేశ స్థలాల పట్టాలు ఇవ్వడం అదృష్టంగా భావిస్తున్నానని ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి హర్షం వ్యక్తం చేసారు. పొరపాటున ఎవరికైనా అర్హతలు ఉండి, నివేశ స్థలం రానివారికి ఇస్తానని, ఎవరు మనస్సును బాధపెట్టుకోవద్దని ఆయన విజ్ఞప్తి చేసారు. కౌశిక్‌రెడ్డి అనే వ్యక్తికి ఎవరిపైన కోపతాపాలు ఉండవని, ప్రజల కోసం, న్యాయబద్దంగా చేయవల్సిన పనిని, ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు చేయనప్పుడు నాకు వారిపై కోపం వస్తుందని, ఆకారణంగా ఎవరిపై నేను కోపం వ్యక్తం చేయనని కౌశిక్ ఆవేదన వ్యక్తం చేసారు. హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసం, ప్రజల కోసం ఒక్కసారి ఎమ్మెల్యేగా నా గెలుపుకు మీరంతా ఆశీస్సులు అందించాలని నా పనితనం లేకపోతే మరోసారి ఓటు అడగనని కౌశిక్‌రెడ్డి అన్నారు.

**ఎమ్మెల్సీకి జర్నలిస్టుల ప్రత్యేక కృతజ్ఞతలు..** ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి నియోజకవర్గంలోని ఐదు మండలాల విలేకరులందరికి నివేశ స్థలాలు ప్రభుత్వ అనుమతితో ఇప్పించినందుకు జర్నలిస్టులు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కృతజ్ఞతగా విలేకరులం మీకు సహాయ సహకారాలు అంది స్తామని, విలేకరులు అందరు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఎంపిపి ఇరుముల్ల రాణి సురేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్, జెడ్పిటిసి బక్కారెడ్డితో పాటు వందలాది మంది విలేకరులు పాల్గొన్నారు.



# ఉద్యోగ భద్రతకై నిరవధిక సమ్మె చేస్తున్న ఎస్ఎస్ఏ ఉద్యోగులు

**- 17వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష, కనికరం చూపని ప్రభుత్వం**



**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చాలీ చాలని వేతనంతో, ఉద్యోగ భద్రతలేని వెట్టి చాకిరి చేస్తున్న తమను వెంటనే రెగ్యులర్ చేయాలని కోరుతూ రాష్ట్ర జేయేసీ పిలుపు మేరకు గత 17 రోజుల నుండి కరీంనగర్ కలెక్టరేట్ ముందు రిలే నిరాహార దీక్ష, నిరవధిక సమ్మె చేస్తున్నారు విద్యా శాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు. మెప్మా, సెర్ప్, ఆర్టీసీ, జూనియర్ లెక్చరర్స్, జూనియర్ పంచాయితీ కార్యదర్శులు, వీఆర్‌ఏలను ప్రభుత్వం ఏవిధంగా రెగ్యులర్ చేశారో అదే విధంగా సమగ్ర శిక్షలో పనిచేస్తున్నటువంటి కాంట్రాక్టు ఉద్యోగులందరికి కూడా వెంటనే ఉద్యోగ భద్రత కల్పించాలని తెలంగాణ సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం జేఏసీ జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి ఆంజనేయులు కోరుతున్నారు. వీరు మాట్లాడుతూ పనికి తగిన వేతనంతో బాటు ఉద్యోగ భద్రత, హెల్త్ ఇన్సూరెన్స్, ఎక్స్‌గ్రేషియా వంటి సదుపాయాలు కల్పించాలని కోరుతూ శనివారం రోజున రిలే దీక్షలో భాగంగా అర్ధనగ్న ప్రదర్శనతో బాటు ఒంటి కాలుమీద నిల్చొని నిరసన తెలిపారు. ప్రభుత్వం కనికరం చూపే వరకు దీక్ష కొనసాగుతుందని, సమ్మెకు వివిధ సంఘాల మద్దతు ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వారికి సంఘ బాధ్యులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో చిగురుమామిడి మండల విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులతో బాటు, జిల్లా సంఘ ప్రధాన కార్యదర్శి దుర్గం శ్రీనివాస్, సీఆర్‌పీల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండా రాజిరెడ్డి, ఎంఐఎస్‌లు దీప్తి, సుకన్య, రజని, కంప్యూటర్ ఆఫరేటర్ల జిల్లా అధ్యక్షులు జిలాని, మహిళా ఉద్యోగులు మంగ, పద్మ, అర్చన, లలిత, రజనీ, స్వప్న, కళావతి, అనిత, రాజేశ్వరి, అన్ని మండలాల 450 మంది ఉద్యోగులు పాల్గొన్నారు.

# శిక్షల పెంపుతోనే సమాజంలో మార్పు

**- ఎస్పి అఖిల్ మహాజన్**

**- కోర్టు డ్యూటి అధికారులను అభినందిచి,రివార్డుల ప్రశంసా పత్రాలు**



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** కోర్టు కెసుల్లో నేరస్తులకు శిక్ష పడేలా చేయడం శిక్షల శాతాన్ని పెంచడం ద్వారా సమాజంలో మంచి మార్పు తీసుకురావచ్చని జిల్లా అఖిల్ మహాజన్ అన్నారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో వివిధ కేసుల్లో నిదుతులకు శిక్ష పడే విధంగా కృషి చేసిన కోర్ట్ విధులు నిర్వహించే పోలీస్ అధికారులు అభినందించి రివార్డులు ప్రశంశ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ న్యాయధికారులతో సమన్వయం పాటిస్తు నేరస్థులకు ఖచ్చితంగా శిక్ష పడే విధంగా ప్రతి ఒక్కరు బాధ్యతగా కృషి చేయాలని సూచించారు. పోలీస్ అధికారులు నిరంతరం పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతి పరిశీలిస్తూ ఉన్నతాధికారుల సలహాలు సూచనలు పాటిస్తూ కేసుల పరిష్కరానికి కృషి చేయాలని కోరారు. పోక్స్ హత్య కేసులను ప్రధానమైనవిగా భావించి ముందుకు సాగాలని ప్రతి కేసుల్లో పంచనమ చేసి సమయంలో ప్రత్యక్ష సాక్షులు పోటోలు వివరాలు సమగ్రంగా ఉండేలా చేసుకోవాలని అన్నారు. సాంకేతికత ప్రస్తుత రోజుల్లో కీలకంగా మారిందని అన్ని కేసుల్లో సైంటిపిక్ అధారాలు కచ్చితంగా జమ చేయాలన్నారు. ప్రధాన నిందుతులకు జీవిత ఖైది పడేలా కృషి చేయాలన్నారు. శిక్షల శాతం పెరిగేలా పని చేసే అధికారులను సిబ్బందికి రివార్డులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. వివిధ కేసుల్లో నేరస్తులకు శిక్ష పడేవిదంగా కృషి చేసిన సిఎంఎస్ ఎస్ ఐ శ్రీకాంత్, కానిస్టేబుల్ మధుసూదన్, వేములవాడ టౌన్ కోర్టు కానిస్టేబుల్ సురేష్, సిరిసిల్ల టౌన్ కోర్టు కానిస్టేబుల్ నరేష్, దేవేందర్, డిసిఆర్బీ కానిస్టేబుల్ అవినాష్‌లకు ఎస్పి అభినందించి ప్రశంశ పత్రాలు,రివార్డ్సులు అందజేశారు.